


# విజయభాను




విశాఖపట్నం, బుధవారం 14-08-2019 VIJAYABHANU DAILY * VISAKHAPATNAM సంపుటి : 42 సంచిక : 291 పేజీలు : 8 వెల : 1 రూపాయి

## త్వరలోనే నూతన పర్యాటక
# పాలసీ ఏర్పాటు

- నెల రోజుల్లో అంతర్జాతీయ పెట్టుబడిదారులతో సమావేశం
- ఉత్తరాంధ్ర జిల్లాల పెట్టుబడిదారుల సమావేశంలో వెల్లడించిన
- రాష్ట్ర పర్యాటక శాఖ మంత్రి ముత్తంశెట్టి శ్రీనివాసరావు




విశాఖపట్నం : నూతన పర్యాటక పాలసీని త్వరలోనే ఏర్పాటు చేయనున్నట్లు రాష్ట్ర పర్యాటక, సాంస్కృతిక మరియు క్రీడలు, యువజన సర్వీసుల శాఖ మంత్రి ముత్తంశెట్టి శ్రీనివాసరావు వెల్లడించారు. మంగళవారం రాష్ట్ర మున్సిపల్ పరిపాలన మరియు పట్టణాభివృద్ధి శాఖమంత్రి బొత్స సత్యనారాయణ, రాష్ట్ర రహదారులు మరియు భవనాల శాఖ మంత్రి ధర్మాన కృష్ణదాసులతోకలసి ఆయన పర్యాటక శాఖ పెట్టుబడిదారులతో ఎపిటిడిసి హరిత రిసార్ట్సులో శ్రీకాకుళం, విజయనగరం, విశాఖ పట్నం జిల్లాలకు సంబంధించి ప్రాంతీయ సదస్సు ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నెల రోజుల్లో స్వదేశీ, విదేశీ పెట్టుబడి దారులతో ఒక సమావేశం ఏర్పాటు చేయనున్నట్లు చెప్పారు. ఈ సమావేశం విశాఖపట్నం లేదా అమరావతిలలో ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు. ఖర్చు చేసే శాఖగా కాకుండా ఆదాయం తెచ్చే శాఖగా ఏర్పాటు చేయాలని ముఖ్యమంత్రి చెప్పార న్నారు. అభివృద్ధిలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు మరియు పిపిపి మోడ్ నుండి సహాయ సహకారాలు అవసరమన్నారు. రాష్ట్రంలో పర్యాటకం అభివృద్ధికి వనరులు పుష్కలంగా ఉన్నాయని, పెట్టుబడిదారులు ముందుకు రావాలని, రాజకీయాలకు అతీతంగా ఉంటుందని పేర్కొన్నారు. కొత్త పర్యాటక పాలసీ విధానంను ముఖ్యమంత్రి దృష్టికి తీసువెల్లనున్నట్లు చెప్పారు. ఇందులో ఏమాత్రం అవినీతిని సహించేది లేదని తెలిపారు. పెట్టుబడి దారులకు ఎవ్వరికి ఏవిధమైన ఇబ్బంది లేకుండా ఉంటుందన్నారు. తరువాయి 2లో..

## అవినీతికి ఆస్కారంలేని
# ఇసుక విధానం



- 200 ఇసుక రీచ్‌లు ఉండాలి
- అక్టోబర్ 15న రైతు భరోసా పంపిణీ
- జిల్లా కలెక్టర్లతో టెలీకాన్ఫరెన్స్
- సీఎం జగన్‌మోహన్‌రెడ్డి

అమరావతి : స్పందన కార్యక్రమంలో వచ్చే వినతుల్లో 90 శాతం పరిష్కారమవుతున్నాయని సీఎం జగన్‌మోహన్‌రెడ్డి అన్నారు. సచివాలయంలో స్పందన కార్యక్రమంతో పాటు ఇళ్ల స్థలాలు, ఇసుక విధానం, రైతు భరోసా, గ్రామ వాలంటీర్లు తదితర అంశాలపై జిల్లా కలెక్టర్లు, ఎస్పీలతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా ఆయన సమీక్ష నిర్వహించారు. జులై మొదటి వారంలో కేవలం 34,541 వినతులు మాత్రమే వచ్చాయని.. అదే నెల చివరి నాటికి వాటి సంఖ్య 1,08,997 చేరిందన్నారు. ప్రజా సమస్యలపై స్పందిస్తున్నందునే వినతుల సంఖ్య పెరిగిందని సీఎం చెప్పారు. క్రమం తప్పకుండా కాల్ సెంటర్ల ద్వారా ప్రజలకు ఫోన్ చేసి వారి అభిప్రాయాలు తీసుకుంటామని.. తరువాయి 2లో..

## భాజపా గూటికి 10 మంది ఎమ్మెల్యేలు




గ్యాంగ్‌టక్: సిక్కిం అసెంబ్లీ ఎన్నికల్లో ఒక్క సీటు కూడా గెలుచుకోని భారతీయ జనతా పార్టీ ఇప్పుడు ఒక్క రోజులోనే రాష్ట్రంలో రెండో అతిపెద్ద పార్టీగా అవతరించింది. తరువాయి 2లో..

## డీజీపీగా గౌతమ్ సవాంగ్



అమరావతి: ఆంధ్రప్రదేశ్ డీజీపీగా గౌతమ్ సవాంగ్‌కు పూర్తి స్థాయి బాధ్యతల్ని అప్పగించారు. యూపీఎస్సీ కమిటీ సిఫారసు మేరకు రాష్ట్ర ప్రభుత్వం మంగళవారం ఉత్తర్వులు జారీ చేసింది. ప్రస్తుతం ఇన్‌ఛార్జ్ డీజీపీగా ఉన్న తరువాయి 2లో..

## ఏకపక్ష నిర్ణయాలొద్దు : పవన్

అమరావతి: తమ పార్టీకి చెందిన రాజోలు ఎమ్మెల్యే రాపాక వరప్రసాద్ అరెస్టుపై జనసేన అధినేత పవన్ కల్యాణ్ స్పందించారు. ప్రజల తరఫున పోలీస్ స్టేషన్‌కు వెళ్లిన రాపాకపై కేసులు పెట్టడం సరికాదన్నారు. ప్రజలు అడిగితే వారికి మద్దతుగా వరప్రసాద్ వెళ్లారని.. అలాంటి వ్యక్తిపై కేసులు పెట్టడమేంటని ప్రశ్నించారు. నెల్లూరు జిల్లాలో వైకాపా ఎమ్మెల్యే జర్నలిస్ట్‌పై దాడికి పాల్పడితే ఎలాంటి చర్యలూ తీసుకోలేదని విమర్శించారు. మలికిపురం ఘటనలో గోటితో పోయేది గొడ్డలిదాకా తెచ్చారని వ్యాఖ్యానించారు. ఈ ఘటన శాంతిభద్రతల సమస్యగా మారకుండా అధికార యంత్రాంగం పరిష్కరించాలన్నారు. జనసేన కార్యకర్తలు, నాయకులు సంయమనంతో ఉండాలని పవన్ విజ్ఞప్తి చేశారు. ప్రభుత్వం ఏకపక్షంగా వ్యవహరించిన తరువాయి 2లో..

## రిజర్వేషన్లు కల్పిస్తామని
## కాపులను మోసం చేస్తున్నారు

### మాజీ మంత్రి ముద్రగడ పద్మనాభం



కాకినాడ: కాపులకు రిజర్వేషన్ల అంశంపై మాజీ మంత్రి ముద్రగడ పద్మనాభం ప్రధాని మోదీకి లేఖ రాశారు. 2017లో తెదేపా ప్రభుత్వం ప్రభుత్వం ఆర్థికంగా వెనకబడిన వర్గాలకు ఇచ్చిన రిజర్వేషన్లలో కాపులకు 5శాతం కోటా కేటాయించిందని, దీనిని కేంద్రం ఆమోదించాలని లేఖలో విజ్ఞప్తి చేశారు. రిజర్వేషన్లు కల్పిస్తామని హామీలు ఇస్తూ ప్రభుత్వాలు తమ జాతిని మోసం చేస్తున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. ఓట్ల కోసమే కాపులను వాడుకుంటున్నారని ప్రధానికి రాసిన లేఖలో ముద్రగడ పేర్కొన్నారు.

## ఘనంగా తిరుపతి ఐఐటి కాన్వొకేషన్



అమరావతి : తిరుపతి కాన్వొకేషన్‌లో 104 విద్యార్థులు ఐఐటి పట్టబద్ధులైయారు కేంద్ర మానవ వనరుల అభివ ృద్ధి శాఖా మంత్రి రమేష్ పోఖ్రియాల్ 'నిషాంక్' వారిచే ఇన్స్టిట్యూట్ చరిత్రలో శాస్వతంగా నిలిచి ఉండే స్టేజ్ 1 ఎ క్యాంపస్ ప్రారంభోత్సవం సందర్భంగా తాత్కాలిక క్యాంపస్ నుండి 5 ఆగస్టు 2015 న ఐఐటి మద్రాసు వారి మద్దతుతో ఐఐటి తిరుపతి తన అకాడమిక్ ప్రోగ్రామ్ ని ప్రారంభించింది. ప్రస్తుత విద్యార్థుల సంఖ్య 823 అందులో బి.టెక్ 582., ఎం.టెక్ 118., 10 ఎం.ఎస్ సి., 32 ఎం ఎస్ మరియు 81 పి హెచ్. డి. విద్యార్థులు ఉన్నారు. అన్ని ఐఐటిలలో బి.టెక్ ప్రోగ్రాంలో అత్యధిక శాతం మహిళా విద్యార్థుల నమోదు (17 శాతం)తో ఈ విద్యాసంస్థ అత్యధిక స్థిర వ ృద్ధి నమోదు చేసుకుంది ఇంజినీరింగ్ లో ఇప్పటికే గ్రాడ్యుయేట్ చేసిన 103 మంది విద్యార్థులలో 75 మంది ఇంజనీరింగ్ మరియు ఆర్ అండ్ డి కంపెనీలు, అనలిటిక్స్, కన్సల్టింగ్, ఫైనాన్స్, మరియు ఐటి రంగాలలో తరువాయి 2లో..




## పట్టిసీమ, చింతలపూడి
# ఆపేయండి

### జాతీయ హరిత ట్రైబ్యునల్ ఆదేశం




దిల్లీ: ఆంధ్రప్రదేశ్‌లో పర్యావరణ అనుమతుల్లేని ఎత్తిపోతల పథకాలను ఆపాలని జాతీయ హరిత ట్రైబ్యునల్ (ఎన్జీటీ) ఆదేశించింది. గోదావరి-పెన్నా, పురుషోత్తపట్నం, పట్టిసీమ, చింతలపూడి ప్రాజెక్టులను నిలిపివేయాలని కోరింది. పర్యావరణ అనుమతులు తీసుకున్నాకే ఆయా పథకాలను నడపాలని ఆదేశించింది. గోదావరి, పెన్నా నదులపై ఎక్కువగా ఎత్తిపోతల పథకాలు చేపడుతున్నారని, దీనివల్ల పర్యావరణం తరువాయి 2లో..






## సివిల్ కేసులపై సమగ్ర పరిశీలన

సాగర్‌నగర్ : సివిల్ కేసుల విషయంలో న్యాయవాదులు సమగ్ర పరిశీలనతో న్యాయస్థానాలలో వాదన వినిపించాలని శ్రీకాకుళం జిల్లా సోంపేట సివిల్ జడ్జి ఎస్.కె.షిరీన్ పేర్కొన్నారు. గీతం స్కూల్ ఆఫ్ లా లో మంగళవారం జరిగిన సమావేశంలో ఆమె ప్రసంగించారు. కేసులను ఫైల్ చేయడం నుంచి వాటిని సరిఅయిన ఆధాలతో, వాదోపవాదాలతో నడిపించడం ముఖ్యమన్నారు. ఈ సందర్భంగా విద్యార్థుల సందేహాలకు సమాధానాలిచ్చారు. కార్యక్రమానికి గీతం స్కూల్ ఆఫ్ లా డైరక్టర్ ప్రొఫెసర్ అనితారావు అద్యక్షత వహించారు.

# అభివృద్ధిని చూసి ఓర్వలేక

### తండ్రీకొడుకులు శాపనార్థాలు పెడుతున్నారు

### నాడు వైఎస్, నేడు జగన్ హయాంలో రాష్ట్రం సశ్యస్యామలం

### బాబు పాలనలో శాంతిభద్రతలను భ్రష్టుపట్టించారు - మంత్రి బొత్స సత్యనారాయణ



విశాఖ సిటీ : రాష్ట్రంలో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అధికారం చేపట్టాక ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి చేస్తున్న అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలను చూసి ఓర్వలేని మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, ఆయన కుమారుడు లోకేష్ తమ ప్రభుత్వానికి శాపనార్థాలు పెడుతున్నారని రాష్ట్ర మునిసిపల్ మంత్రి బొత్స సత్యనారాయణ ఎద్దేవా చేశారు. మంగళవారం స్థానిక పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అధికారం చేపట్టాక రాష్ట్ర అభివృద్ధికి ప్రజా సంక్షేమానికి ప్రకృతికూడా సహాయం చేస్తోందని బొత్స అన్నారు. గడచిన 10 సంవత్సరాలలో ఆశించిన స్థాయిలో వర్షాలు లేక రైతన్నలు ఎన్నో ఇబ్బందులకు గురయ్యారని తెలియజేశారు. నాడు వైఎస్ఆర్ పాలనలో, నేడు జగన్ పాలనలో విరివిగా వర్షాలు కురవడంతో నదులు పొంగిపొర్లుతున్నాయని అన్నారు. దీంతో రైతన్నలు ఆనందోత్సాహాలులో వెల్లివిరుస్తున్నాయన్నారు. బాబు హయాంలో కరువు, అతివృష్టి, అనావృష్టితో ఎన్నో బాధలు పడ్డామన్నారు. రాష్ట్రంలో గడిచిన 5 సంవత్సరాలలో శాంతిభద్రతలకు విఘాతం కలిగించారని, ఎక్కడ చూసినా దాడులు, అరాచకాలుతోనే కాలం గడిచిపోయిందన్నారు. గత ప్రభుత్వంలో ఇసుక పేరుతో దోపిడీ చేశారని, నదుల అనుసంధానం పేరుతో నిధుల అనుసంధానంతో కోట్ల రూపాయలు అవినీతికి పాల్పడ్డారని ఆయన విమర్శించారు. ఈ కార్యక్రమంలో అవంతి శ్రీనివాస్, యంపీ ఎంవివి సత్యనారాయణ, విఎంఆర్‌డిఎ చైర్మన్ ద్రోణంరాజు శ్రీనివాస్, ఎమ్మెల్యేలు గుడివాడ అమర్‌నాథ్, తిప్పల నాగిరెడ్డి, నగర అధ్యక్షుడు వంశీకృష్ణ శ్రీనివాస్, మాజీ ఎమ్మెల్యే డాక్టర్ మళ్ల విజయప్రసాద్, ఉత్తర నియోజకవర్గ సమన్వయకర్త కె.కె. రాజు, రాష్ట్ర కార్యదర్శి చొక్కాకుల వెంకటరావు, అక్కరమాని విజయనిర్మల, రొంగలి జగన్నాథం, బెహరా భాస్కరరావు, కొయ్యా ప్రసాదరెడ్డి, బాణాల శ్రీను, పోతు సత్యనారాయణ, తదితరులు పాల్గొన్నారు.

## రోడ్డు ప్రమాదంలో మహిళ మృతి



భీమునిపట్నం: రోడ్డు ప్రమాదంలో మహిళ మృతి చెందిన సంఘటన తగరపువలస జాతీయ రహదారిపై జరిగింది. స్థానికులు ఇచ్చిన వివరాల ప్రకారం విజయనగరం జిల్లా భోగాపురం మండలం లింగాలవలస గ్రామానికి చెందిన కనకల బంగారుతల్లి తన కుమారుడు తో స్కూటీ పై ఆనందపురం నుండి లింగాలవలస వస్తుండగా జీడిపప్పు షాపులు సమీపంలో అదుపు తప్పి స్కూటీ మీదనుంచి కిందకు పడిపోగా వెనుక నుంచి వస్తున్న విశాఖ నుంచి శ్రీకాకుళం వెళ్ళే నాన్ స్టాప్ ఆమె మీదనుంచి వెలిపోవడంతో అక్కడి కక్కడే మృతి చెందిన ట్లు స్థానికులు తెలిపారు. ఈ ప్రమాదం నకు కారణమైన బస్సు అక్కడే ఉంది. బస్సు ఢీకొని ఆమె పడిపోయిందా లేక స్కూటీ అదుపుతప్పి పడిపోయింద అన్న వివరాలు తెలియాల్సి ఉంది. పంచనామా నిమిత్తం మృతదేహాన్ని పోలీసులు భీమిలి ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. భీమిలి పోలీసులు కేసు దర్యాప్తు చేస్తున్నారు.

## ఉచిత దంత వైద్య శిబిరం

భీమునిపట్నం : స్థానిక ప్రభుత్వ ఉన్నత పాఠశాల లో మంగళవారం ఫ్రెండ్స్ అసోసియేషన్ ఆఫ్ భీమిలి (ఫాబ్) మరియు హాసిని డెంటల్ క్లినిక్ తగరపువలస ఆధ్వర్యంలో విద్యార్థిని విద్యార్థులకు ఉచిత దంత వైద్య శిబిరం నిర్వహించారు.. ఈ సందర్భంగా డాక్టర్ కాళ్ళ లావణ్య విద్యార్థులను పరీక్షించి ఉచితంగా మందులు అందజేసారు . ఈ సందర్భంగా ఫాబ్ ఫౌండేషన్ పాఠశాల కి సుమారు 15,000 రూపాయల విలువచేసే సౌండ్ బాక్స్ మరియు మైక్ లు పాఠశాల ప్రధానోపాధ్యాయులు జి. వెంకటరావు కి భీమిలి గణిత మాస్టారు ఎం.ఎన్.ఆచారి చేతుల మీదుగా అందజేశారు.

ఈ కార్యక్రమంలో ఫాబ్ ప్రతినిధులు కాళ్ళ సన్నీ, ముసునూరి సూర్య శ్రీనివాస్, కట్టమూరి. అశోక్ పాఠశాల ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

## ఉచిత బస్ పాస్‌లు పంపిణీ




భీమునిపట్నం: చిట్టివలస 2 వ వార్డు కొండపేటలో గల జిల్లా పరిషత్ బాలికొన్నత పాఠశాల విద్యార్థినులకు తగరపువలస వాస్తవ్యులు, సాయి ఇన్ ఫ్రా అధినేత లైన్ టి వి ఎస్ నాయుడు ఆర్థిక సహాయంతో 150 మంది విద్యార్థినులకు ఉచితంగా బస్ పాస్ లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో , బిజెపి నాయకులు సత్తరవు వాయునందనరావు, ఆర్.టి..సి. సిబ్బంది బాలమురళి, అప్పలరాజు, పాఠశాల ఉపాద్యాయులు పాల్గొన్నారు.

## పిలకవానిపాలెంలో పర్యటించిన జోనల్ కమిషనర్



మధురవాడ, మహా విశాఖ ఐదవ వార్డు పరిధిలో పిలకవాని పాలెం గ్రామంలో జోన్ వన్ కమిషనర్ బి రాము పర్యటించారు జాతీయ రహదారి నుంచి గ్రామానికి వెళ్ళు మార్గానికి ఇరువైపులా డ్రైనేజీ వ్యవస్థ లేకపోవడంతో ఇబ్బందులు పడుతున్నామని, మురికి నీరు ద్వారా పిల్లలు, పెద్దలు రోగాల బారిన పడుతున్నామని గ్రామస్తులు జోనల్ కమిషనర్ దృష్టికి తీసుకువచ్చారు, అలాగే అనధికారికంగా రహదారిని ఆక్రమించి నిర్మిస్తున్న 2 భవనాలను పరిశీలించి వాటిని తక్షణం నిలిపివేయాలని సంబంధిత అధికారులకు సూచించారు, పిలకవాని పాలెం రహదారి మధ్యలో నిల్వ వున్నా మురుగు నీటిని వెంటనే తొలగించి ఎటువంటి ఇబ్బంది లేకుండా డెబ్రీస్ వేసి వెంటనే రహదారిని మరమత్తుకు కావల సిన చర్యలు చేపట్టాలని సిబ్బంది ని ఆదేశించారు, కార్యక్రమంలో పట్టణ ప్రణాళిక అధికారి హరిదాసు, ఐదవ వార్డ్ వైకాపా అధ్యక్షుడు పాతిన శ్రీనివాసు, కృష్ణమూర్తి పాత్రుడు,పిళ్ళా సూరిబాబు, రమణమూర్తి, తదితరులు పాల్గొన్నారు

## బీసీలకు పెద్దపీట వేసింది జగన్మోహన్‌రెడ్డి

**- జిల్లా బీసీ సెల్ అధ్యక్షుడు కోటాన రాము**



సబ్బవరం . బీసీలకు పెద్దపీట వేసింది మన ముఖ్య మంత్రి జగన్మోహన్ రెడ్డి అని కోటాన రాము పేర్కొన్నారు మద్దిలపాలెం లో సోమవారం జరిగిన వైసిపి కార్యక్రమంలో ఏర్పాటుచేసిన బీసీ సెల్ విభాగం ఏర్పాటు చేసిన కార్యవర్గ సమావేశంలో విశాఖ బీసీ సెల్ అధ్యక్షులు కోటన రాము మాట్లాడుతూ బీసీలకు పెద్దపీట వేసింది మన ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి అని అన్నారు తన మంత్రివర్గంలో బీసీలకు 50 శాతం పైగా అవకాశం కల్పించాలన్నారు గత టిడిపి ప్రభుత్వం బీసీలకు అన్యాయం చేసిందని అన్నారు వారిని ఎన్నికలకు వాడుకొని విస్మరించిందని ఆరోపించారు స్థానిక సంస్థల ఎన్నికలలో బీసీలు అందరూ నడుంబిగించి జగనన్నకు అండగా నిలబడి వైసిపి పార్టీ బలపర్చిన అభ్యర్థులను గెలిపించాలన్నారు ప్రభుత్వం చేపట్టిన పథకాలను ప్రజల ముందుకు తీసుకువెళ్లి అర్థమయ్యేలా పథకాల గురించి వివరించాలని కార్యకర్తలను కోరారు నేడు టిడిపి వారు ప్రభుత్వంపై బురద జల్లుతున్నారు అని జగనన్న ప్రవేశపెట్టిన నవరత్నాల పథకాలను చూసి ఓర్వలేక తప్పుడు ప్రచారాలు చేస్తున్నారని విమర్శించారు ఎవరు ఎటువంటి వారో ప్రజలు తెలుసుకున్నాను ఈ కార్యక్రమంలో తిప్పల నాగిరెడ్డి, దివాకర్ ,కే రామన్న పాత్రుడు ,వనం అచ్చెన్నాయుడు తదితరులు పాల్గొన్నారు.

## సింహగిరిపై ఉచిత సామూహిక వరలక్ష్మీ వ్రతములు

సింహాచలం:శ్రీ వరాహాలక్ష్మీనారసింహస్వామి వారి ఆలయంలో ఉచిత సామూహిక వరలక్ష్మీ వ్రతములు నిర్వహించనున్నట్లు ఆలయ దేవస్థానం అధికారులు తెలియజేసారు .

సామూహిక వారలక్ష్మీవ్రతములు మూడవ వారం నాల్గవ వారం (16 వ తేదీ 23వ తేదీ )లో కొండపైన నారసింహ మండపంలో జరపను న్నట్లు తెలిపారు. వ్రతంలో పాల్గొనదలిచిన మహిళా భక్తురాలకు దేవస్థానం వారు పూజా సామాగ్రి మొత్తం ఉచితంగా అందజేయనున్నారు పూజకు కేవలం కలశ చెంబు దీపారాధన కుందే పళ్లెం (ఇత్తడి /స్టీల్ )తప్పకుండా ముందుగా వ్రతం అనంతరం రైక గాజులు పులిహోర లడ్డు ప్రసాదం ఉచితంగా అందజేయుదరని ఉచిత దర్శనం భోజనం కొండపైకి క్రిందకి ఉచిత రవాణా సౌకర్యం ఏర్పాట్లు చేస్తున్నట్టు అధికా రులు తెలిపారు ఈ వ్రతంలో పాల్గొనదలిచిన మహిళలు కొండ ద్రిగువ టీటీడీ కళ్యాణమండపంలో గాని కొండపైన సమాచార కేంద్రంలో గాని వారి ఆధార్ కార్డుతో ముందుగా పేరు నమోదు చేసుకోవలసినిదిగా అధికారులు కోరారు శ్రీ సింహవల్లీ తాయారు సన్నిధిలో లక్షకుంకుమార్చన :- శ్రావణమాసం పురష్కరించుకొని అప్పన్న ఆలయంలో గల శ్రీ సింహవల్లీ తాయారు అమ్మవారి ఆలయంలో ఐదు శ్రావణశుక్రవారములు లక్షకుంకుమార్చన ఆర్జిత సేవ మరియు సహస్రనామార్చన పూజ జరపనున్నట్టు ఆలయ అధికారులు తెలియజేసారు ఇందులో పాల్గొన దల్చిన భక్తులు లక్షకుంకుమార్చనకు 2500 రూ లు సహస్రనామార్చన పూజ 500 రూ లు చెల్లించి ఈ సేవలో పాల్గొనవచ్చునని అధికారులు తెలియజేసారు .

**మొదటి పేజీ తరువాయి**

## ఘనంగా తిరుపతి ఐఐటి కాన్వొకేషన్

తమ చోటుని సంపాదించుకున్నారు, మిగిలిన వారు భారతదేశంలో మరియు విదేశాలలో తమ ఉన్నత విద్యను అభ్యసిస్తున్నారు. తిరుపతి, 13 ఆగస్టు 2019: మొత్తం 103 బి.టెక్ విద్యార్థులు మరియు ఒక ఎం.ఎస్. డిగ్రీ విద్యార్థి ఈ రోజు (13 ఆగస్టు 2019) జరిగిన ఇండియన్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ తిరుపతి మొదటి కాన్వొకేషన్‌లో పట్టబద్ధులైయారు. ఈ చారిత్రాత్మక సంఘటనలో భాగంగా డాక్టర్ ఆదిములపు సురేష్ (ఆంధ్రప్రదేశ్ గౌరవ విద్యాశాఖా మంత్రి), బల్లి దుర్గా ప్రసాద రావు (గౌరవ పార్లమెంటు సభ్యుడు, తిరుపతి నియోజకవర్గం), బి. మధుసూధనరెడ్డి (గౌరవ శాసనసభ సభ్యుడు, శ్రీకాళహస్తి నియోజకవర్గం), మరియు ఆర్. సుబ్రహ్మణ్యం ఐ ఎ ఎస్, (కార్యదర్శి (హెచ్ఇ), ఎంహెచ్‌ఆర్డి, భారత ప్రభుత్వం) వారి సమక్షంలో కేంద్ర మానవ వనరుల అభివ ృద్ధి మంత్రి (ఎంహెచ్‌ఆర్‌డి) రమేష్ పోఖ్రియాల్ 'నిశాంక్' చే ఇన్స్టిట్యూట్ యొక్క స్టేజ్ 1 ఎ (ట్రాన్సిట్) క్యాంపస్‌ను వారి కరకమలాలచే ప్రారంభించడం జరిగింది. స్టేజ్ 1 ఎ ట్రాన్సిట్ క్యాంపస్ పర్మనెంట్ క్యాంపస్‌లో అనుసంధానించబడుతుంది, ఇది ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వంచే అందించబడిన యెర్పేడు-వెంకటగిరి హైవేలోని మెర్లపాక గ్రామంలోని 530 ఎకరాలలో విస్తరించడం జరుగుతుంది. దశలవారీగా తదుపరి నిర్మాణం 2021 నాటికి పూర్తవుతుందని అంచనా వేయడం జరిగింది. ముందుకు కొనసాగుతూ, డాక్టర్ రమేష్ పోఖ్రియాల్ మాట్లాడుతూ, "ఐఐటి గ్రాడ్యుయేట్లు మన దేశంలో మరియు విదేశాలలో స్టార్టప్‌లకు మద్దతుని ఇచ్చి వారితో పనిచేయడంలో ఎల్లప్పుడూ ముందున్నారు. నేటి ఈ స్టార్టప్‌లు రేపు పెద్ద కార్పొరేట్ సంస్థలుగా రూపాంతరం చెంది మన ఆర్థిక వ్యవస్థకు ఎంతో దోహదపడుతాయి. మన ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ దార్శనిక ప్రణాళికలలో ఒకటైన 'మేక్ ఇన్ ఇండియా' మరియు 'స్టార్టప్ ఇండియా'వంటి వాటికీ మీ లాంటి యువప్రతిభావంతుల అవసరం ఎంతో ఉంది. ఈ దేశం యొక్క ఆర్థిక నిర్మాణానికి దోహదపడే సంస్థలకు విస్త ృతమైన పరిధిని స ృష్టించడానికి ప్రతిభావంతులైన విద్యార్థులను కలిగిన ఇలాంటి ఐఐటి క్యాంపస్ల అవసరం ఎంతో ఉంది."డాక్టర్ రమేష్ పోఖ్రియాల్ ఇంకా మాట్లాడుతూ, "దేశంలో ఎక్కువ భాగం గ్రామాలు మరియు చిన్న పట్టణాల్లో నివసిస్తున్నారు మరియు వారి దైనందిన జీవితంలో సైన్స్ అండ్ టెక్నాలజీని వారి అవసరాలకు కూడా తీర్చాలని మనం మర్చిపోకూడదు. సాధారణ పౌరుల సామాజిక మరియు ఆర్థిక స్థితిని మెరుగుపరచకుండా మనం అద్భుతమైన ఆటోమేషన్, ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్, మెషిన్ లెర్నింగ్ మరియు ఇంధన మరియు ఉత్పాదక రంగాలలో స్థిరమైన ప్రగతిని సాధించినా ఉపయోగం లేదని నేను ఖచ్చితంగా అనుకుంటున్నానని తెలిపారు.

## అవినీతికి ఆస్కారంలేని ఇసుక విధానం

అధికారులు ఎలా స్పందిస్తున్నారనే దాన్ని తెలుసుకుంటామన్నారు. అసంతృప్తి స్థాయి 1 శాతం కన్నా తక్కువే ఉండాలని జగన్ అధికారులకు దిశానిర్దేశం చేశారు.

**200 ఇసుక రీచ్‌లు ఉండాలి**

ఇసుక కొరత ఎక్కువగా ఉన్నట్లు ఫిర్యాదులు వస్తున్నాయని సీఎం చెప్పారు. అవినీతికి ఆస్కారం లేని ఇసుక విధానాన్ని తీసుకొస్తామన్నారు. ఇప్పుడున్న 65 ఇసుక రీచ్‌ల నుంచి సరిపడా ఇసుక ఇవ్వలేమని.. ప్రస్తుత డిమాండ్ మేరకు 200 ఇసుక రీచ్‌లు ఉండాలని ఆయన అభిప్రాయపడ్డారు. సెప్టెంబర్ 5లోపు ప్రతి రీచ్‌లో వేబ్రిడ్జిలు, వీడియో కెమెరాలు ఉండాలన్నారు. పట్టణాల్లోని ముఖ్యమైన ప్రాంతాల్లో డంపింగ్ యార్డులు పెట్టాలని సూచించారు. వరదలతో ఇసుక రీచ్‌లు మూతపడ్డాయని.. వరదలు తగ్గగానే మరింత ఇసుక అందుబాటులోకి వస్తుందని కలెక్టర్లు సీఎంకు తెలిపారు.

**గ్రామ సచివాలయం ద్వారానే కౌలు రైతులకు కార్డులు**

అక్టోబర్ 15న రైతు భరోసా పంపిణీ చేస్తామని సీఎం జగన్ చెప్పారు. ఈ కార్యక్రమం ప్రారంభోత్సవానికి ప్రధాని మోదీని ఆహ్వానించామన్నారు. దేశం మొత్తం ఈ కార్యక్రమం వైపు చూడాలని.. ఎక్కడా పొరపాట్లు లేకుండా చూసుకోవాల్సిన బాధ్యత కలెక్టర్లదేనని చెప్పారు. గ్రామ సచివాలయం ద్వారానే కౌలు రైతులకు కార్డులు అందజేస్తామన్నారు. కౌలు రైతులు అందజేసే కార్డులు 11 నెలల కాలానికి వర్తిస్తాయని చెప్పారు. రైతులకు ఎలాంటి నష్టం రాకుండా, భూమిపై తనకున్న హక్కులపై భంగం కలగకుండా కేవలం పంటపై పాత్రమే 11 నెలలపాటు కౌలు రైతుకు హక్కు వస్తుందన్నారు. కౌలు రైతులకు కార్డులు అందగానే వాళ్లు కూడా రైతు భరోసాకు అర్హులవుతారని జగన్ స్పష్టం చేశారు. ఈ ఒక్కసారి మాత్రమే రైతు భరోసాను రబీకి ఇస్తున్నామని.. వచ్చే ఏడాది నుంచి మేలోనే ఇచ్చి ఖరీఫ్‌లో రైతులకు బాసటగా ఉంటామని సీఎం వివరించారు.

**వాలంటీర్ల నియామకం ఓ రికార్డు**

రాష్ట్రంలో గ్రామ వాలంటీర్ల నియామకం ఒక రికార్డు అని సీఎం వ్యాఖ్యానించారు. కేవలం 40 రోజుల వ్యవధిలో 2.5 లక్షలమందిని నియమించామన్నారు. గ్రామ వాలంటీర్ల వ్యవస్థను ఆగస్టు 15న విజయవాడ, గుంటూరులలో ప్రారంభిస్తామని చెప్పారు. మండల స్థాయిలో ఎమ్మెల్యేలు, మండలస్థాయి అధికారులు ప్రారంభిస్తారన్నారు. వాలంటీర్ల విధులపై షెడ్యూల్ తయారుచేశామని చెప్పారు. ఆగస్టు 16 నుంచి 23 వరకు వాలంటీర్లు వారికి కేటాయించిన కుటుంబాలను పరిచయం చేసుకుంటారన్నారు. గ్రామవాలంటీర్లు సెప్టెంబరు 1 నుంచి సెప్టెంబరు 10 వరకూ బియ్యం, పింఛన్లు డోర్ డెలివరీ చేస్తారని సీఎం తెలిపారు. నాణ్యమైన, ప్యాకింగ్ చేసిన బియ్యం పంపిణీని పైలట్ ప్రాజెక్టుగా శ్రీకాకుళం జిల్లాలో ప్రారంభిస్తున్నామని.. ఆ తర్వాత మిగిలిన జిల్లాల వర్తింపజేస్తామని ఆయన స్పష్టం చేశారు. సెప్టెంబరు 11 నుంచి 15 వరకు పింఛన్లు, రేషన్‌కార్డులు, ఇళ్లస్థలాలు, రైతు భరోసా లబ్ధిదారులను వాలంటీర్ల గుర్తిస్తారన్నారు. మరోవైపు గ్రామ, వార్డు సచివాలయాల్లో 1.34 లక్షల ఉద్యోగాలకు సుమారు 22 లక్షల మంది దరఖాస్తు చేశారని.. పరీక్షలు రాసేవారికి ఎలాంటి ఇబ్బందీ రాకుండా చూడాలని సీఎం ఆదేశించారు.

## డీజీపీగా గౌతమ్ సవాంగ్

ఆయన తాజా ఉత్తర్వులతో పూర్తి స్థాయి డీజీపీగా కొనసాగనున్నారు. సవాంగ్ 1986 బ్యాచ్‌కు చెందిన ఐపీఎస్ అధికారి.

## భాజపా గూటికి 10 మంది ఎమ్మెల్యేలు

ఇప్పటివరకు ప్రతిపక్ష పార్టీగా ఉన్న సిక్కిం డెమోక్రటిక్ ఫ్రంట్ పార్టీ నుంచి 10 మంది ఎమ్మెల్యేలు ఒకేసారి భాజపాలో చేరారు. మంగళవారం భాజపా కార్యనిర్వాహక అధ్యక్షుడు జేపీ నడ్డాను కలిసిన ఎమ్మెల్యేలు.. పార్టీ జనరల్ సెక్రటరీ రామ్ మాధవ్ సమక్షంలో కాషాయ కండువా కప్పుకున్నారు.

ఒక్క సిక్కిం మినహా ఈశాన్య రాష్ట్రాలన్నింటిలో ప్రత్యక్షంగానో.. పరోక్షంగానో భాజపా అధికారంలో ఉంది. కొన్నింటిలో నేరుగా ప్రభుత్వాన్ని ఏర్పాటు చేయగా.. మరికొన్ని రాష్ట్రాల్లో ప్రాంతీయ పార్టీలతో పొత్తు పెట్టుకుని అధికారంలో ఉంది. ఈ నేపథ్యంలో తాజా చేరికలతో సిక్కింలోనూ భాజపా బలపడినట్లయింది.

సిక్కింలో మొత్తం 32 అసెంబ్లీ నియోజకవర్గాలున్నాయి. రాష్ట్రంలో సుదీర్ఘ కాలం అధికారంలో ఉన్న సిక్కిం డెమోక్రటిక్ ఫ్రంట్(ఎస్‌డీఎఫ్) ఇటీవల జరిగిన ఎన్నికల్లో స్వల్ప తేడాతో ఓటమి చవిచూసింది. ఈ పార్టీకి 15 స్థానాలు రాగా.. సిక్కిం క్రాంతికారి మోర్చా 17 స్థానాల్లో గెలిచి ప్రభుత్వాన్ని ఏర్పాటుచేసింది. అయితే ఎస్‌డీఎఫ్ నుంచి ఎన్నికైన ఎమ్మెల్యేల్లో ఇద్దరు చెరో రెండు స్థానాల్లో పోటీ చేసి రెండు చోట్లా విజయం సాధించారు. దీంతో ఫలితాల అనంతరం వారు ఒక స్థానానికి రాజీనామా చేయాల్సి వచ్చింది. అలా ఎస్‌డీఎఫ్ సంఖ్యా బలం 13కు పడిపోయింది. ఈ 13 మందిలో 10 మంది ఎమ్మెల్యేలు నేడు భాజపాలో చేరారు.

ఎస్‌డీఎఫ్ అధినేత పవన్ చామ్లింగ్ దేశంలోనే అత్యంత ఎక్కువ కాలం ముఖ్యమంత్రిగా పనిచేసి రికార్డు సృష్టించారు. 25ఏళ్లకు పైగా ఆయన సిక్కిం సీఎంగా సేవలందించారు.

## పట్టిసీమ, చింతలపూడి ఆపేయండి

దెబ్బతింటోందని మాజీ మంత్రి వట్టి వసంతకుమార్, త్రినాథ్‌రెడ్డి ఎన్జీటీలో పిటిషన్ దాఖలు చేశారు. ఈ పిటిషన్‌పై గతంలోనే విచారణ చేపట్టిన ఎన్జీటీ.. అనుమతులు లేకుండా ప్రాజెక్టులు కడుతుంటే మీరేం చేస్తున్నారంటూ కేంద్ర కాలుష్య నియంత్రణ మండలి (సీపీసీబీ), ఏపీ కాలుష్య నియంత్రణ మండలి (ఏపీ పీసీబీ) కేంద్ర పర్యావరణ శాఖలపై అక్షింతలు వేసింది. దీనిపై ఆయా బోర్డులతో ఓ సంయక్త కమిటీని నియమించింది. నష్టాన్ని అంచనావేసి నివేదిక ఇవ్వాల్సిందిగా నాలుగు వారాల సమయమిచ్చింది. తాజాగా ఆ కమిటీ నివేదిక అందజేసింది. దీనిపై విచారణ చేపట్టిన ఎన్జీటీ తాజాగా ఆదేశాలు జారీ చేసింది. పర్యావరణ అనుమతులు పొందిన తర్వాతనే ఆయా ప్రాజెక్టులను తిరిగి కొనసాగించాలని స్పష్టం చేసింది.

## ఏకపక్ష నిర్ణయాలొద్దు : పవన్

పక్షంలో పరిస్థితులు చేయిదాటితే మాత్రం తానే స్వయంగా రాజోలుకు వచ్చి మద్దతుగా నిలబడతానన్నారు. మలికిపురం ఘటనపై ఎప్పటికప్పుడు పార్టీ ముఖ్య నేతలతో సమీక్షిస్తున్నట్టు పవన్ చెప్పారు.

**జనసేన ఎమ్మెల్యే బెయిల్‌పై విడుదల**

తూర్పుగోదావరి జిల్లా రాజోలు జనసేన ఎమ్మెల్యే రాపాక వరప్రసాద్‌కు బెయిల్ మంజూరైంది. తాజాగా ఆయన స్టేషన్ బెయిల్‌పై విడుదలయ్యారు. మలికిపురం పోలీస్‌స్టేషన్‌పై తన అనుచరుల దాడి చేశారంటూ కేసు నమోదు కావడంతో ఉత్కంఠ పరిస్థితుల నేపథ్యంలో రాపాక పోలీసుల ఎదుట లొంగిపోయిన విషయం తెలిసిందే. అయితే తీవ్ర ఉద్రిక్త పరిస్థితుల మధ్య పోలీసులు ఆయనను రాజోలు కోర్టులో హాజరు పరిచారు. ఈ కేసు తమ పరిధిలోకి రాదని కోర్టు స్పష్టంచేసినట్టు సమాచారం. ప్రజాప్రతినిధులకు సంబంధించిన కేసులపై విజయవాడలోని ప్రత్యేక కోర్టుకు వెళ్లాలని పోలీసులకు సూచించింది. అంతేకాకుండా రాపాకకు స్టేషన్ బెయిల్ మంజూరు చేయాలని ఆదేశించడంతో పోలీసులు ఆయనకు స్టేషన్ బెయిల్ మంజూరు చేసి విడుదల చేశారు.

# మహిళా రిజర్వేషన్ బిల్లు పెట్టి బి.సి. మహిళల వాటా తేల్చాలి



విశాఖపట్నం : భారత శాసనాల చరిత్రలో అత్యంత జాప్యవంతమైన బిల్లుగా వాసికెక్కిన మహిళా రిజర్వేషన్ (108వ రాజ్యాంగ సవరణ) బిల్లుని లోక్‌సభలో పెట్టి బిసి మహిళల రిజర్వేషన్ వాటా తేల్చాలని పూలే సేన వ్యవస్థాపకుడు, న్యాయవాది కదిరి రాము డిమాండ్ చేశారు. 1996లో ఈ బిల్లుకి బీజం పడినప్పటికీ చట్టానికి నోచుకోలేదని, 2010 మార్చి 9న రాజ్యసభ ఆమోదం పొందినప్పటికీ పార్లమెంటు దిశగా అడుగులు వేయకపోవడం శోచనీయమని పత్రికా ప్రకటనలో పేర్కొన్నారు. మహిళలకు 33 శాతం రిజర్వేషన్ అమలైతే సుమారు 181 మంది మహిళలు ఒక్క పార్లమెంటులోనే అడుగుపెట్టగలరని ఆశాభావం వ్యక్తం చేశారు. అదే విధంగా 56 శాతం బహుజనులైన బిసిలకు రాజకీయ రిజర్వేషన్లు కల్పించాలని, సావిత్రిబాయి పూలే జయంతిని మహిళా ఉపాధ్యాయ దినంగా ప్రకటించాలని, పూలే జయంతిని జాతీయ సెలవు దినంగా గుర్తించాలని, పూలే జీవితాన్ని పాఠ్యాంశంగా చేర్చాలని డిమాండ్ చేశారు. ఏప్రిల్‌ను బహుజనుల మాసంగా ఆచరించి, బహుజన మేధావుల స్ఫూర్తిని చాటాలని పిలుపునిచ్చారు.

# తగరపువలస 10వ వార్డులో జోనల్ కమిషనర్ పర్యటన



భీమునిపట్నం: మంగళవారం ఉదయం జోనల్ కమిషనర్ గోవిందరావు భీమిలి డివిజన్ 10.వ వార్డు . సత్యనారాయణ పేటలో పర్యటించారు . కొండ దిగువ ఇళ్లలు మెట్లు లేక ప్రజలు ఇబ్బంది పడుతున్నారని .ఆ సమస్యను పరిష్కరించాలని ప్రజలు కోరారు .అలాగే సంత ను కూడా చూసారు సంత పరిస్తితి ని చూసి జోనల్ కమీషనర్ ఆగ్రహం వ్యక్తంచేశారు. ప్రవేట్ మార్కెట్ యజమానిని ఆఫీస్‌కి రమ్మని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో భీమిలి పట్టణ కమిటీ నాయకులు వార్డు నాయకులు జగ్గుపల్లి ప్రసాద్, జీరు వెంకటరెడ్డి, బాస్కర్ రెడ్డి, గ్రామస్తులు పాల్గొన్నారు.

## గ్రామ పంచాయితీ కార్మికుల సమస్యలు పరిష్కరించాలి

అచ్యుతాపురం : గ్రామ పంచాయితీ కార్మికుల సమస్యలు వెంటనే పరిష్కరించాలని సిఐటియు జిల్లా కార్యదర్శి రొంగలి రాము డిమాండ్ చేశారు .మంగళవారం మండల కార్యలయం ముందు సిఐటియు ఆధ్వర్యంలో తమ సమస్యలు పరిష్కరించాలంటు పంచాయితీ కార్మికులు చేపట్టిన ధర్నాలో పాల్గొని మాట్లాడారు . కార్మికులకు బకాయిపడ్డ వేతనాలు వెంటనే చెల్లించాలని , గుర్తింపు కార్డులు , పిఎఫ్ ,ఈఎస్ఐ సదుపాయం కల్పించలన్నారు . పారిశుధ్య కార్మికులకు ప్రకటించిన 18 వేలు వేతనాన్ని పంచాయితీ కార్మికులకు అమలు చేయాలన్నారు .అనంతరం కార్మికులతో కలిసి ఎంపీడీఓ నిర్మలాదేవికి వినతిపత్రం అందజేశారు .ఈ కార్యక్రమంలో శరణం శ్రీను , అప్పలనాయుడు ,శ్రీరాములు ,లక్ష్మి తదితర కార్మికులు పాల్గొన్నారు .

# నిజాతీతో సేవలందించండి

## రాష్ట్ర శాసనసభాపతి తమ్మినేని సీతారాం



శ్రీకాకుళం : నిజాయితీతో సేవలనందించాలని రాష్ట్ర శాసనసభాపతి తమ్మినేని సీతారాం పేర్కొన్నారు. మంగళవారం ఆమదాలవలస పురపాలక సంఘం ప్రాంగణంలో నిర్వహించిన వార్డు వాలంటీర్ల శిక్షణా కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిధిగా విచ్చేసారు. వారితో ముఖాముఖి కార్యక్రమంలో శాసన సభ్యుని హోదాలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ, ఇడుపులపాయ నుండి ఇచ్ఛాపురం వరకు 3600 కి.మీ. మేర పాదయాత్రచేసి వివిధ వర్గాల ప్రజల సమస్యలను వై.ఎస్.జగన్మోహన్ రెడ్డి తెలుసుకున్నారని, ముఖ్యమంత్రి అయిన తరువాత, వారి సమస్యలను పరిష్కరించడానికి నవరత్నాలను ప్రవేశ పెట్టారని చెప్పారు. వాటిని క్రింది స్థాయి వరకు పారదర్శకంగా అర్హులందరికీ అమలు చేయాలనే వుద్దేశ్యంతో వాలంటీర్లు, గ్రామ సచివాలయ వ్యవస్థను రూపొందించడం జరిగిందని తెలిపారు. ఇది ప్రతి గడపకు పరిపాలన చేరవేసే వ్యవస్థ అని, క్రింది నుండి పై స్థాయి వరకు జవాబుదారీగా వ్యవహరిస్తుందని అన్నారు. పాలనలో పారదర్శకతకు ఇది నిదర్శనమని అన్నారు. ఈ వ్యవస్థలో జవం, జీవం మీరే అని, మహిళలకు 50 శాతం రిజర్వేషన్లను కల్పించడం వంటి అనేక చారిత్రాత్మక చట్టాలను చేయడం జరిగిందని అన్నారు. వాలంటీర్ల వ్యవస్థ ఏ లక్ష్యంతో స్థాపించారో, దానిపై పూర్తి అవగాహన పొందాలన్నారు. కొత్త వ్యవస్థ. అనితర సాధ్యమని, వాలంటీర్లకు ఇది గొప్ప అవకాశమని, భవిష్యత్ లో రెగ్యులర్ ఉద్యోగులుగా మారే అవకాశం వుందన్నారు. సేవలను నిజాయితీగా, నిర్భీతిగా అందించాలని, ఎటువంటి ఆరోపణలకు తావు లేకుండా పనిచేయాలని, అనవసరపు ఆరోపణలకు భయపడాల్సిన అవసరం లేదని అన్నారు. ఇళ్లకు వెళ్ళేటప్పుడు రేషన్, పింఛను, మరుగుదొడ్లు తదితర అన్ని అంశాలను పరిశీలించాలన్నారు. వాలంటీర్లు అందించిన నివేదికలను తుది నివేదికలుగా పరిగణించడం జరుగుతుందని చెప్పారు. వ్యవస్థను విజయవంతం చేయాలని, ప్రతీ గ్రామ సచివాలయాలను సందర్శిస్తామని, వ్యవస్థలో బలాలు, బలహీనతలు గమనించి లోటుపాట్లను పరిష్కరిస్తామన్నారు. ఆగస్టు 15 నుండి విధులను నిర్వహించాలన్నారు. పింఛనులు, హౌసింగ్, మరుగుదొడ్ల నిర్మాణం వంటి పథకాలు అర్హులందరికీ అందించాలన్నారు. సెప్టెంబరు 1వ తేదీ నుండి ప్రజా పంపిణీ వ్యవస్థ ద్వారా రేషన్ సరకులను నేరుగా ఇంటికే అందించే కార్యక్రమం అమలు చేయడం జరుగుతుందని, శ్రీకాకుళం జిల్లాను ఒక మోడల్ జిల్లాగా ఎంపిక చేసి ఈ కార్యక్రమాన్ని అమలు చేయనున్నట్లు తెలిపారు. ఇళ్లస్థలాలు లేని నిరుపేదలను గుర్తించి వారికి ఉగాది నుండి ఇళ్ళస్థలాలను అందించే కార్యక్రమం ప్రభుత్వం చేపడుతున్నట్లు తెలిపారు. ప్రభుత్వ స్థలాన్ని గుర్తించే బాధ్యత వాలంటీర్లదేనని అన్నారు. రెవెన్యూ డివిజనల్ అధికారి మరియు పురపాలక సంఘం ప్రత్యేక అధికారి ఎం.వి.రమణ మాట్లాడుతూ వాలంటీర్ల ద్వారా ప్రభుత్వ సేవలు ఇంటి వద్దకే అందుబాటులోకి వస్తుంది 236 మంది వాలంటీర్ల పోస్టులలో 213 పురపాలక సంఘంలో నియామకం ఖాళీగా ఉన్న వాటిని త్వరలో భర్తీ చేస్తామన్నారు. సెప్టెంబర్ 1వ తేదీ నుండి రేషన్ ఇంటివద్దకే జిల్లాలో ప్రయోగాత్మకంగా అమలు చేస్తున్నట్లు తెలిపారు. పేద ప్రజలకు ప్రభుత్వ పథకాలు అందించడంలో ఎటువంటి పొరపాట్లు చేయరాదని అన్నారు. 8వ వార్డ్ వాలంటీరు అనూష,16వ వార్డ్ వాలంటీరుగా ఎంపికైన కళ్యాణి, మాట్లాడుతూ మంచి సమాజం నిర్మించుటానికే వాలంటీర్ల వ్యవస్థ ఏర్పడింద న్నారు. 119 రకాల సేవలను అందించడం జరుగుతుందన్నారు. ప్రతీ వాలంటీరు 50 ఇళ్లకు అందించాల్సి వుంటుదని తెలిపారు. ప్రభుత్వం ప్రవేశపెట్టిన అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలు ప్రతీ కుటుంబానికి అందించాలన్నారు. ఈ కార్యక్రమంలో ప్రభుత్వం అమలు చేస్తున్న నవ రత్నాల కార్యక్రమం పట్ల స్పష్టమైన అవగాహన కలిగించారు. ఈ కార్యక్రమంలో మునిసిపల్ కమీషనర్ ఎం. రవిసుధాకర్, మాజీ మునిసిపల్ చైర్మన్ బొడ్డేపల్లి రమేష్., జె జె మోహన రావు, చిన్నయ్య, చిరంజీవి నాగ్, తహశీల్దార్ పి.రాంబాబు, తదితరులు పాల్గొన్నారు.

# రేస్ వాక్‌లో సన్ స్కూల్ విద్యార్ధి ప్రతిభ



భీమునిపట్నం: ఈనెల తొమ్మిది నుండి పదకొండువ తేది వరకూ జరిగిన ఎపిఎఎ వారిచే గుంటూరులో ఆచార్య నాగార్జున యూనివర్సిటీ లో నిర్వహించిన స్టేట్ మీట్ లో 24 జిల్లాల నుండి 30 మంది క్రీడాకారులు పాల్గొనగా ఇందులో భీమిలి సన్ స్కూల్ లో పదవ తరగతి చదువుచున్న విద్యార్థిని డి.అనిత శ్రీ అండర్ 16 విభాగం నుంచి మూడు కిలోమీటర్ల రాష్ట్ర స్థాయి రేస్ వాక్ లో మొదటి స్థానం కైవశం చేసుకున్నదని సన్ స్కూల్ అదినేత కైతపల్లి. శ్రీనివాసరావు తెలియ జేసారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అనితశ్రీ చదువు లో టాప్ పది ర్యాంకు లో ఉంటూ క్రీడలలో కూడా తన సత్తా చాటు కుందని ఆటల వల్ల చదవు పై ఆసక్తి పెరగడమే కాకుండా జ్ఞాపక శక్తి కూడా పెరుగుతుందనే నమ్మకంతో తన ప్రగాడ విశ్వాసాన్ని నిల్పి మొదటి స్థానం కైవసం చేసుకోగలిగిందని తెలిపారు.అనితశ్రీ ని కోచ్ అరుణ్ కుమార్ లను ప్రశంసిస్తూ విద్యార్థులు విద్య తో పాటు క్రీడా రంగం తో కూడా అబివృద్ధి చెందాలని, అటువంటి ప్రజ్ఞా,ప్రతిభ గల విద్యార్థులకు తాను ఎల్లప్పు డు అండగా ఉంటానని అన్నారు.ఈ కార్యక్రమంలో ఉపాద్యాయులు అనితశ్రీని అభినంధించారు.

# పేదరిక నిర్మూలనే మ్యాజిక్ బస్ లక్ష్యం

విశాఖపట్నం : పేదరిక నిర్మూలనే లక్ష్యంగా మ్యాజిక్ బస్ పని చేస్తోందని మ్యాజిక్ బస్ గ్లోబల్ సీఈవో జయంత్ రాస్తోగి తెలిపారు. క ృష్ణా కాలేజీ దగ్గర ఉన్న మ్యాజిక్ బస్ కార్యాలయంలో మంగళవారం అంతర్జాతీయ యువజన దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి విచ్చేసిన పూర్వ విద్యార్థులు తమ అనుభవాలను పంచుకున్నారు. ఈ సందర్భంగా జయంత్ మాట్లాడుతూ ఇండియాలో పేదరిక నిర్మూలన కార్యక్రమాలు చేపట్టే సంస్థల్లో అతిపెద్దదైన మ్యాజిక్ బస్ పిల్లలు, యువకులతో కలిసి పని చేస్తోందన్నారు. మ్యాజిక్ బస్ 42 జీవనోపాధి కేంద్రాల్లో అంతర్జాతీయ యువజన దినోత్సవ వేడుకలు జరుపుకుందని తెలిపారు. పనిలో లింగ సమానత్వం ఉండాలన్నారు. ప్రతి ఒక్కరూ తమ జీవితాన్ని ఎలా మలచుకోవాలో క్రీడా ఆధారిత ఆటల ద్వారా నేర్చుకుంటారన్నారు.

ఇండియాలోని మ్యాజిక్ బస్ తన చైల్డ్ హుడ్ టు లైవ్లీహుడ్ ప్రోగ్రాం ద్వారా ఒక మిలియన్ మందికి చేరువైందన్నారు. ఈ కార్యక్రమంలో పాల్గొనే వారు మాధ్యమిక విద్యను పూర్తి చేయడంతో పాటు స్థిరమైన కెరీర్‌తో పాటు ఉపాధి పొందవచ్చునని తెలిపారు. 28 వేల మంది యువతకు శిక్షణ ఇచ్చిందని పేర్కొన్నారు. వ్యవస్థీక ృత రంగంలో 70 శాతంపైగా యువత ఉద్యోగాలు పొందారన్నారు. ప్రతి ఏడాది 1.2 మిలియన్ల మంది యువకులు ఉద్యోగ విపణిలోకి ప్రవేశిస్తారన్నారు. కానీ 85 శాతం మంది నిరుద్యోగులకు నైపుణ్య శిక్షణ అవసరమని వివరించారు. ప్రస్తుత విద్యా విధానం యువతకు ఉపాధి కల్పించే విధంగా లేదన్నారు. పేదరికంలో నివసించే వారికి ఇది మరింత కష్టంగా ఉందన్నారు. ఎందుకంటే పేదరికం విద్యపై ప్రత్యక్ష ప్రభావాన్ని చూపుతోందన్నారు. వస్థీక ృత రంగంలో ఉపాధి పొందే యువకుడి సామర్థ్యాన్ని మా జీవనోపాధి కార్యక్రమం యువతకు అనుకూలమైన నైపుణ్యాలను బదిలీ చేస్తోందన్నారు. పేదరికం నుంచి తప్పించుకోవడానికి సహాయపడుతోందని తెలిపారు.

చట్టాన్ని పాటించే వారుగా.. దేశ వ ృద్ధికి దోహదపడే పన్ను చెల్లించే పౌరులును తయారు చేయడంలోనూ, బలమైన, స్థితిస్థాపకంగా ఉన్న భారతదేశాన్ని నిర్మించడంలో మ్యాజిక్ బస్ సహయపడుతోందని పేర్కొన్నారు. మ్యాజిక్ బస్ తో ఉన్న గ్రాడ్యుయేట్లకు యజమానులచే అధిక డిమాండ్ ఉందన్నారు. ఇటువంటి నమ్మకాన్ని వ్యక్తం చేస్తున్న యజమానులకు క ృతజ్ఞతలు తెలుపుతున్నామన్నారు.

ఈ కార్యక్రమంలో పూర్వ విద్యార్థులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# అర్హులైన వారందరకి పింఛను అందజేస్తాం

## వైకాపా ఉత్తర నియోజకవర్గ సమన్వయకర్త కె కె రాజు



మర్రిపాలెం : గ్రేటర్ విశాఖ 39వ వార్డు గాంధీనగర్ కమ్యూనిటీ హాల్ పెన్షన్ మేళా జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా వై.యస్.ఆర్.కాంగ్రెస్ పార్టీ విశాఖ ఉత్తర నియోజకవర్గ సమన్వయకర్త కె.కె.రాజు పాల్గొన్నారు.

ఈ సందర్భంగా కె కె రాజు మాట్లాడుతూ అర్హులైన వారందరికీ ప్రభుత్వం ద్వారా పింఛన్లు అందజేయడం ప్రభుత్వ లక్ష్యమని అన్నారు. తరువాత అర్హులైన వారందరికీ పెన్షన్ పత్రాలను అందజేసారు. కార్యక్రమంలో 39వ వార్డు అధ్యక్షురాలు పప్పల సునీత, విశ్వనాథ రాజు, రెయ్యి వెంకటరమణ, పైడి శ్రీను, నంబాళ రాజేష్, శైలేష్, దమయంతి, రత్న, వెంకట్, యస్. రాము, జి.వి.యం.సి అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# టీవీ టూరిజం మణి భూషణ్‌కు సంఘమిత్ర అవార్డు



విశాఖపట్నం : నగరానికి చెందిన ప్రముఖ పర్యాటక స్వచ్ఛంద సంస్థ డిజిటల్ వీడియోస్ మరియు విశాఖ ట్రావెల్ అండ్ టూరిజం ఫౌండేషన్, టీవీ టూరిజం ఛానల్ అధినేత మరియు ఫిలిం డైరెక్టర్ అయిన ఆర్.మణి భూషణ్ కుమార్‌కు నగరంలోని ప్రముఖ హోటల్ ఆర్ ఆర్ గ్రౌండ్ నందు జరిగిన విశాఖ మీడియా సర్వీసెస్ వారి 12వ వార్షికోత్సవ వేడుకల్లో భాగంగా, సమాజ సేవలో ఉన్నతమైన ఆశయాలు కలిగిన వ్యక్తులను సంఘమిత్ర అవార్డులతో సత్కరించే కార్యక్ర మంలో భాగంగా మణి భూషణ్‌కి సంఘమిత్ర అవార్డుతో విశాఖ పట్నం మెట్రో రీజియన్ డెవలప్మెంట్ అథారిటీ చైర్మన్ అయినటువంటి ద్రోణంరాజు శ్రీనివాస్ చేతుల మీదుగా అత్యంత ప్రతిష్టాత్మకమైన సంఘమిత్ర అవార్డును 2019 ప్రధానం చేశారు.

ఉత్తమ పర్యాటక సోషల్ మీడియా
వెబ్ ఛానల్ - టీవీ టూరిజం -

ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విశాఖ పర్యాటక అభివృద్ధికి గత 21 ఏళ్లుగా చేస్తున్న వారి సేవలను మరియు ఇటీవల ప్రారంభించి ఎంతో ప్రజాదరణ పొందిన టీవీ టూరిజం వెబ్ ఛానల్ సోషల్ మీడియాలో ఒక ప్రభంజనం సృష్టిస్తుందని ఎన్నో సామాజిక చైతన్య కార్యక్రమాల ద్వారా ప్రజల్లో అవగాహన కల్పిస్తూ... సమాజం కోసం పర్యాటక అభివృద్ధికి నిరంతరం కృషి చేస్తున్న మణి భూషణ్ గారి సేవలను కొనియాడారు .

సంస్థ సభ్యులైన నీరజ, గుణాదిత్య, సీతారామస్వామి తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

# ప్రశాంతంగా జరిగిన ఎ.పి.ఆర్.జె.సి ఎంట్రన్స్ పరీక్ష



భీమునిపట్నం: ప్రభుత్వ గురుకుల పాఠశాలలలో 6,7 తరగతులలో చేరేందుకు మంగళవారం ప్రవేశ పరీక్ష నిర్వహించినట్లు ప్రిన్సిపాల్ సి.ఎన్ స్వామి తెలిపారు. భీమునిపట్నం, అచ్యుతాపురం(బాలికలు), నర్సీపట్నం(బాలురు) ప్రభుత్వ గురుకుల పాఠశాలలలో 6, 7 తరగతులలో చేరేందుకు మంగళవారం ప్రవేశ పరీక్ష నిర్వహిం చారు .ఉదయం 10నుండి12వరకు 6వతరగతికి,మధ్యాహ్నం 2నుంచి4వరకూ 7వతరగతి కి మధ్యాహ్నం నిర్వహించినట్లు చెప్పారు. ఎగ్జామ్ అబ్జర్వ్ గా సి హెచ్ కృష్ణా రావు పాల్గొన్నారు.

# శాకాంబరీ అలంకరణలో దర్శనం ఇవ్వనున్న దుర్గాలమ్మ



మధురవాడ, చంద్రంపాలెం జాతర గట్టుపై కొలువై ఉన్న శ్రీ దుర్గాలమ్మ అమ్మవారి ఆలయంలో శ్రావణ మాసం సందర్భంగా మూడవ శుక్రవారం అమ్మవారిని శాకంబరీ దేవి గా అలంకరించడం జరుగుతుందని మంగళ వారం పాత్రికేయుల సమావేశంలో ఆలయ కమిటీ తెలిపింది, ఉదయం 6 గంటల నుండి రాత్రి 7 గంటల వరకు మాత్రమే భక్తులు అమ్మవారిని శాకాంబరీ అలంకరణ దర్శనం ఉంటుందన్నారు, ఉదయం 10 గంటల నుంచి ప్రత్యేక కుంకుమ పూజ కార్యక్రమాలు జరగనున్నాయని భక్తులు అమ్మవారికి సమర్పించే కానుకలు, నైవేద్యాలు ఉదయం 9 గంటలకల్లా అందించాలని ఈ అవకాశాన్ని భక్తులందరూ వినియో గించుకోవాలని విజ్ఞప్తి చేశారు, ఈ కార్యక్రమంలో ఆలయ ధర్మకర్త పిళ్ళాకృష్ణం నాయుడు, ఆలయ కమిటీ అధ్యక్షులు పిళ్ళా సూరిబాబు, కార్యదర్శి తాతారావు, జాయింట్ సెక్రెటరీ రామారావు, ఆలయ కమిటీ సభ్యులు పాల్గొన్నారు

# విద్యార్ధి దశ నుంచే నాయకత్వ లక్షణాలు పెంపొందించుకోవాలి



మధురవాడ, విద్యార్థులు నాయకత్వ లక్షణాలను చిన్ననాటి నుంచే అవలంబించుకోవాలని లెఫ్టినెంట్ కర్నల్ సుబ్బరాజు అభిప్రాయపడ్డారు, మంగళవారం గ్రీన్ డెల్ స్కూల్లో స్కూల్ కెప్టెన్ల ప్రమాణ స్వీకార కార్యక్రమంకు ముఖ్య అతిథిగా హాజరై ఎంపికైన విద్యార్థులకు బ్యాడ్జీలు ప్రధానం చేసిన అనంతరం విద్యార్థులతో ప్రమాణ స్వీకారం చేయించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నేటి బాలలే రానున్న రోజుల్లో దేశానికి మార్గదర్శకులుగా నిలవాలని, విద్యతో బాటు నాయకత్వ లక్షణాలతో అన్ని విభాగాల్లోనూ ముందుకు దూసుకుపోవాలని, నిస్వార్థ నిబద్ధతతో పాఠశాల నియమ నిబంధనల ప్రకారం నడుచుకోవాలని పాఠశాల ఉన్నత కు తోడ్పడాలని తెలిపారు ఈ సందర్భంగా ఏర్పాటుచేసిన వివిధ సంస్కృతిక కార్యక్రమాలు అలరించాయి,

కార్యక్రమంలో స్కూల్ డైరెక్టర్ దీపికా దాస్,ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ దివ్య దాస్, ప్రిన్సిపాల్ శారదా రెడ్డి, విద్యార్థుల తల్లిదండ్రులు స్కూల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# మహిళల సర్వతోముఖాభివృద్ధికి కృషిచేయండి

## వైస్సార్సీపీ నగర యువజన విభాగం అధ్యక్షుడు కొండా రాజీవ్ గాంధీ



విశాఖ సిటీ : ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర మహిళా కమీషన్ ఛైర్పర్సన్‌గా నూతనంగా నియమితులైన వాసిరెడ్డి పద్మను తాడేపల్లిలోని ఆమె నివాసం వద్ద వైస్సార్సీపీ విశాఖ నగర యువజన విభాగం అధ్యక్షుడు కొండా రాజీవ్ గాంధీ మర్యాద పూర్వకంగా కలుసుకుని శుభాకాంక్షలు తెలియ జేసారు .

ఈ సందర్భంగా మహిళా లోకానికి వాసిరెడ్డి పద్మ ఒక రక్షణ కవచంలా ఉంటూ మహిళల సర్వతోముఖాభివృద్ధికి తప్పక శ్రమిస్తారని కొండా రాజీవ్ గాంధీ విశ్వాసం వ్యక్తం చేసారు.

విజయభాను

## సంపాదకీయం

# వరదల బెడద

ఎండాకాలమంతటా వేడి గాలులలో అల్లాడిపోయిన బాధలు మరుపునకు రాకముందే ఇప్పుడు పలు రాష్ట్రాలు వరదల బారినపడి విలవిలలాడుతున్నాయి. కేరళ, కర్ణాటక, మహారాష్ట్ర, గుజరాత్ రాష్ట్రాలను వరదలు ముంచెత్తడంతో దాదాపు రెండు వందల మంది మరణించారు. లక్షలాది మంది నిరాశ్రయులయ్యారు. కేరళలోనే వంద మందికి పైగా మరణించడమో, గల్లంతవడమో జరిగింది. కర్టాటక, మహారాష్ట్ర, గుజరాత్ రాష్ట్రాలలో దాదాపు వంద మంది ప్రాణాలు కోల్పోయారు. కేరళలో రెండున్నర లక్షల మంది, కర్ణాటకలో నాలుగు లక్షల మంది సహాయ శిబిరాలలో ఉన్నారు. సైనికదళాలు రంగంలోకి దిగి సహాయచర్యలు చేపడుతున్నాయి. పలు చోట్ల సాధారణం కన్నా అనేక రెట్లు ఎక్కువ వానలు పడటం గమనించవలసిన విషయం. కేరళలోని కొజికోడ్‌లో 21 సెంటీమీటర్ల, త్రిచూర్‌లో 19.9 సెంటీమీటర్ల వాన పడ్డది. ఈ అతివృష్టి, అనావృష్టి వలయంలో మనం చిక్కుకుపోయాం. అమెరికా అధ్యక్షుడు ట్రంప్ సంగతి సరేసరి, మన దేశంతో సహా ప్రపంచమంతటా కొందరు పెద్దలు వాతావరణ మార్పు అనే ప్రచారం వట్టిదేనని ఇంకా వాదిస్తున్నారు. చాలా ప్రభుత్వాలు ప్రపంచానికి ముంచుకొస్తున్న ప్రమాదాన్ని పట్టించుకోవడం లేదు. కానీ ప్రతిదేశమూ వాతావరణ మార్పు ఫలితాన్ని అనుభవిస్తూనే ఉన్నది. ఇటీవల తొలకరి ఆలస్యమై సుదీర్ఘమైన వేడి గాలులను చవి చూసిన మన దేశంలోని పలు రాష్ట్రాలు ఇప్పుడు వరద బారిన పడ్డాయి. వాతావరణ మార్పు వల్ల అనేక ఉపద్రవాలు వచ్చి పడుతున్నాయనేది నిజమే. కానీ దానిని కారణంగా చూపి ప్రభుత్వాలు తమ బాధ్యతల నుంచి తప్పించుకోవడం సరికాదు. వాతావరణ మార్పును అరికట్టడానికి ప్రాంతీయంగా తమ వంతు చర్యలు తీసుకోవాలె. మరోవైపు వైపరీత్యాలను తక్షణం ఎదుర్కొనడానికి తగిన వ్యూహాలను రచించుకొని ఆచరించాలె. ఈ చర్యలేవీ తీసుకోకుండా వాతావరణ మార్పుపైనే మొత్తం నెట్టేయడం కనిపిస్తున్నది. పరిస్థితి విషమంగా మారిందని అనుభవపూర్వకంగా తెలిసిన తరువాత కూడా కొన్ని రాష్ట్ర ప్రభుత్వాలు పర్యావరణ పరిరక్షణ చర్యలను తీసుకోవడం లేదు. ఈ అంచనాకు అతీతమైన వైపరీత్యాలకు వాతావరణ మార్పు కారణమని మరొకసారి వాతావరణవేత్తలు గుర్తుచేయవలసి వస్తున్నది. రుతుపవనాల గతి మారుతున్నదని, వైపరీత్యాల తీవ్రత పెరుగుతున్నదని ఇది స్పష్టంగా వాతావరణ మార్పు ఫలితమేనని సెంటర్ ఫర్ సైన్స్ అండ్ ఎన్విరాన్‌మెంట్ సంస్థ స్పష్టంగా చెబుతున్నది. వాతావరణ మార్పునకు సంబంధించిన ప్యానెల్ (ఐపీసీసీ) గత బుధవారం నాడు వాతావరణ మార్పు భూమి అనే తమ ప్రత్యేక నివేదికను విడుదల చేసింది. ప్రకృతి వ్యవస్థ గతంలో ఏనాడూ లేనంత ఒత్తిడికి గురవుతున్న వైనాన్ని ఈ నివేదిక వెల్లడించింది. దీనివల్ల భూసారం దెబ్బతిన పంటలు పండించలేని పరిస్థితి ఎదురవుతుంది. తీవ్రమైన ఆహార సంక్షోభం పొంచి ఉన్నది. దీనిని ఏ ఒక్క చర్య ద్వారా పరిష్కరించలేము. ప్రభుత్వ విధానాలలో, ప్రజల జీవన సరళిలో భారీ మార్పులు రావలసి ఉన్నది. పునరుత్పాదక ఇంధనాలు మాత్రమే వాడాలె. వ్యవసాయరంగంలో కూడా మౌలిక మార్పులు తీసుకరావాలె. భారత్‌లో 7,500 కిలోమీటర్ల మేర తీర ప్రాంతం ఉన్నది. హిమాలయ ప్రాంతంలో చిన్నపెద్ద హిమనదులు పదివేల వరకు ఉన్నాయి. దేశవ్యాప్తంగా భిన్న భౌగోళిక ప్రాంతాలున్నాయి. అందువల్ల భారత్‌పై వాతావరణ మార్పు ప్రభావం పరిపరివిధాల ఉంటుంది. ఇప్పుడు వివిధ రాష్ట్రాలలో వరదల వల్లనైనా అప్రమత్తం కావాలె. వాతావరణ మార్పు వల్ల అనేక ఉపద్రవాలు వచ్చి పడుతున్నాయనేది నిజమే. కానీ దానిని కారణంగా చూపి ప్రభుత్వాలు తమ బాధ్యతల నుంచి తప్పించుకోవడం సరికాదు. వాతావరణ మార్పును అరికట్టడానికి ప్రాంతీయంగా తమ వంతు చర్యలు తీసుకోవాలె. మరోవైపు వైపరీత్యాలను తక్షణం ఎదుర్కొనడానికి తగిన వ్యూహాలను రచించుకొని ఆచరించాలె. ఈ చర్యలేవీ తీసుకోకుండా వాతావరణ మార్పుపైనే మొత్తం నెట్టేయడం కనిపిస్తున్నది. పరిస్థితి విషమంగా ఉన్నా పర్యావరణ పరిరక్షణ చర్యలు గైకొనడం లేదు.




*2 వ పట్టణ పోలీస్ స్టేషన్ అధికారులు సీఐ శ్రీనివాసు , ఎస్ ఐ సనపల కగేశ్వర్ రావు మరియు క్రైమ్ పోలీస్ వారి ఆధ్వర్యంలో 29 వ వార్డు , జెండా చెట్టు ప్రాంతం లో సైబర్ నేరాల మీద అవగాహన కార్యక్రమం ఏర్పాటు చేశారు..*
*ఈ కార్యక్రమం లో గరికిన గౌరీ, వార్డు అధ్యక్షులు తోట పద్మావతి లింగం శ్రీను , వార్డు ముఖ్య నాయకులు మరియు బొడ్డేటి ప్రసాద్ (జిల్లా పార్లిమెంట్ కార్యదర్శి), రమేష్ (రాష్ట్ర కార్యదర్శి యువజన విభాగం) , సనపల రవీంద్ర భరత్ (ప్రెసిడెంట్ - వాణిజ్య విభాగం దక్షిణ నియోజకవర్గం) పాల్గొన్నారు.*

# జగన్-కేసీఆర్ ఏపీకి అన్యాయం చేస్తున్నారు

## తెదేపా విస్తృత స్థాయి సమావేశంలో చంద్రబాబు



విజయవాడ: ప్రజల స్వేచ్ఛను హరించేలా ప్రభుత్వం వ్యవహరిస్తోందని తెదేపా జాతీయ అధ్యక్షుడుచంద్రబాబు వ్యాఖ్యానించారు. ప్రజలు తిరుగుబాటు చేసే పరిస్థితి తెచ్చుకోవద్దని పాలక పక్షాన్ని హెచ్చరించారు. విజయవాడ ఏ కన్వెన్షన్ సెంటర్‌లో నిర్వహించిన తెదేపా రాష్ట్రస్థాయి విస్తృత సమావేశంలో ఆయన మాట్లాడారు. మంచిగా పని చేస్తే నిర్మాణాత్మక ప్రతిపక్ష పాత్ర పోషిద్దామనుకున్నామని, ప్రభుత్వం విధ్వంసకరంగా పని చేస్తున్నందున పోరాట బాట పట్టక తప్పడంలేదన్నారు. జగన్ 'పులివెందుల పంచాయితీలు' రాష్ట్రంలో చేయనివ్వమని హెచ్చరించారు.

బదిలీలు, ఇతర వత్తిళ్లకు లొంగి వైకాపా దాడుల పట్ల పోలీసులు ఉదాసీనంగా ఉండటం తగదన్నారు. సభాపతి తన హుందాతనాన్ని కాపాడుకోవాలని హితవు పలికారు. మంచి నిర్ణయాలను ఎప్పుడూ ప్రోత్సహిస్తామని, అందులో భాగంగానే ఆర్టికల్ 370 రద్దుకు మద్దతు పలికామని చెప్పారు. రాష్ట్రంలో అభివ ృద్ధి కార్యక్రమాలన్నీ నిలిపివేశారని ఆందోళన వ్యక్తం చేశారు. ఉచిత ఇసుకను అమలు చేస్తే ఎన్నో విమర్శలు చేశారని, ఇప్పుడు అధిక ధరకు విక్రయిస్తున్నారని మండిపడ్డారు. దీనిని బట్టి ఇసుక దోపిడీకి ఎవరు పాల్పడ్డారో అర్థమవుతోందని ఎద్దేవా చేశారు." పేదవాడికి రూ.5 కే అన్నం పెట్టే 'అన్న' క్యాంటీన్లను మూసేశారు. అనేక సంక్షేమ పథకాలు రద్దు చేశారు. వీటన్నిటిపైనా పోరాడేందుకు కార్యాచరణ రూపొందించుకుందాం" అని పార్టీ నాయకులకు పిలుపునిచ్చారు.

గోదావరి నీటిని తెలంగాణ భూభాగంలోకి తీసుకెళ్లి అక్కడి నుంచి శ్రీశైలానికి తెస్తామనడం అన్యాయమని చంద్రబాబు ఆరోపించారు. జగన్- కేసీఆర్ ఆంధ్రాకు అన్యాయం చేసేలా ఆలోచిస్తున్నారని అన్నారు. మన భూభాగం నుంచే నీటిని తీసుకెళ్లే ప్రాజెక్టులకు ఆలోచనలు చేయాలని, 450 కిలోమీటర్లు నీటిని తీసుకుపోవడం ప్రజల సెంటిమెంట్‌కు సంబంధించిన విషయమని అన్నారు.

ఇది ఇద్దరు ముఖ్యమంత్రులు అనుకొని చేసే కార్యక్రమం కాదని చంద్రబాబు మండిపడ్డారు. స్వార్థ నిర్ణయాలతో రాష్ట్ర ప్రయోజనాలను దెబ్బతీయొద్దని హితవు పలికారు.



# విజ్ఞాన శాస్త్ర విస్తరణలో గ్రంధాలయాల కీలకభూమిక

## గీతం వైస్ ఛాన్సలర్ ప్రొఫెసర్ కె.శివరామకృష్ణ



సాగర్‌నగర్ : విజ్ఞాన శాస్త్ర విస్తరణలో గ్రంథాలయాలు కీలక భూమిక వహించాయని అయితే సమకాలీన ప్రజల అవసరాలకు అనుగుణంగా మార్పు చెందడం ద్వారా ప్రస్తుత తరానికి చేరువకావాలని గీతం డీమ్డ్ విశ్వవిద్యాలయం వైస్ ఛాన్సలర్ ప్రొఫెసర్ కె.శివరామకృష్ణ సూచించారు. గ్రంధాలయ పితామహుడు ప్రొఫెసర్ ఎస్.ఆర్. రంగనాథన్ 128వ జయింతి సందర్భంగా గీతం నాలెడ్జి రిసోర్స్ సెంటర్‌లో జరిగిన కార్యక్రమంలో ఆయన ముఖ్యఅతిథిగా హాజరై ప్రసంగించారు. విద్యార్థులు, అద్యాపకులు నిరంతరం తమ వృత్తి నైపుణ్యాన్ని పెంచుకోవడానికి గ్రంథపఠనం దోహదపడుతుందన్నారు. గ్రంధాలు, జర్నల్స్ వంటివి డిజిటలీకరణ అవుతున్న నేపధ్యంలో గ్రంధాలయాలు సహితం పాఠకుల అవసరాలను గుర్తించి తగిన విధంగా మార్పు చెందాల్సి ఉందన్నారు. గీతం లెర్నింగ్ అండ్ సస్టైనబిలిటీ సెంటర్ డైరక్టర్ ప్రొఫెసర్ ఎస్.ఎస్.ప్రసాదరావు మాట్లాడుతూ గ్రంధాలయాది ,కారుల దినోత్సవ సందర్భంగా వివిధ జర్నల్స్ వాడకం పై అద్యాపకులకు అవగాహన కలిగించామన్నారు. గీతం నాలెడ్జి రిసోర్స్ సెంటర్ అధిపతి డాక్టర్ నాగరత్నామణి స్వర్గీయ ఎస్. ఆర్.రంగనాధన్ గ్రంధాలయ విస్తరణకు చేసిన సేవలను వివరించారు. కార్యక్రమంలో భాగంగా ఉత్తమ గ్రందాలయ వాడకం దారులుగా నిలిచిన విద్యార్థులకు, అద్యాపకులకు అవార్డులు అందజేశారు.

# పెకింగ్ వర్సిటీలో అనిట్స్ విద్యార్థికి ప్రవేశం

## - దేశం నుంచి ఒక్కరికే అవకాశం - అభినందించిన వీసీ ఆచార్య పి.వి.జి.డి ప్రసాద రెడ్డి



ఎ.యు : అంతర్జాతీయ స్థాయిలో 22వ స్థానంలో నిలచిన చైనాలోని పెకింగ్ వర్సిటీలో అంధ్రవిశ్వవిద్యాలయం అనుబంధ కళాశాల అనిట్స్‌కు చెందిన విద్యార్థి హరి వంశీ మెయిదకు ప్రవేశం లభించింది. మాస్టర్స్ అఫ్ మేనేజ్‌మెంట్ (ఎఐఎం) కోర్సులో ప్రపంచ వ్యాప్తంగా 26మంది విద్యార్థులకు మాత్రమే ప్రవేశం కల్పిస్తారు. ఇటువంటి ప్రతిష్టాత్మకమైన వర్సిటీలో, ఎంఐఎం కోర్సులో విశాఖకు చెందిన విద్యార్థి ప్రతిభ చూపడం పట్ల ఏయూ వీసీ ఆచార్య పి.వి.జి.డి ప్రసాద రెడ్డి హర్షం వ్యక్తం చేశారు. హరి వంశీ మెయిదను తన కార్యాలయంలో అభినందించారు. విశాఖకు చెందిన విద్యార్థులు అంతర్జాతీయ విశ్వవిద్యాలయాలలో ప్రతిష్టాత్మక కోర్సుల్లో ప్రవేశం పొందడం పట్ల ఆనందం వ్యక్తం చేశారు.

# గ్రంథాలయాలే దేవాలయాలు

## రిజిస్ట్రార్ ఆచార్య వి.క్రిష్ణమోహన్



ఎ.యు గ్రంథాలయాలే ఆధునిక దేవాలయాలని ఆంధ్రాయూనివర్సిటీ రిజిస్ట్రార్ ఆచార్య వి.కృష్ణమోహన్ తెలిపారు. ఆంధ్రాయూ నివర్సిటీలోని డాక్టర్ వివిఎస్.కృష్ణాలైబ్రరీలో మంగళవారం ఉదయం లైబ్రరీసైన్స్ పితామహులు డాక్టర్ ఎస్.ఆర్.రంగనాథన్ 128 జయంతి ఉత్సవాలు ఘనంగా నిర్వహించారు. దీనికి ముఖ్య అతిథిగా రిజిస్ట్రార్ కృష్ణమోహన్ పాల్గొని ప్రసంగించారు. పుస్తకాల అధ్యయనం ద్వారా మనిషి సంపూర్ణ ప్రగతికి దోహదం చేసినట్టు అవుతుందన్నారు. ఇటీవల కాలంలో డిజిటల్ విప్లవం కొత్త పుంతలు తొక్కినప్పటికీ పుస్తకాలకు ఇంకా ఆదరణ పెరుగుతూనే ఉందని గుర్తుచేశారు. డాక్టర్ రంగనాథన్ తన అద్భుత కృషితో ప్రపంచంలోనే లైబ్రరీసైన్స్ పితామహునిగా గుర్తింపుపొంది భారతావని కీర్తిని మరింత పెంచారని చెప్పారు. పుస్తకాల పఠనం ద్వారా విజ్ఞానం, మనోవికాసం, నడవడిక, సత్ప్రవర్తన, ప్రేరణ లభిస్తాయన్నారు. పోటీ ప్రపంచంలో తట్టుకోవాలంటే నిరంతర పుస్తక పఠం ఎంతో అవసరం అని చెప్పారు. తాను ఐఐఎం అహ్మదాబాద్‌లో ఏడాదిన్నర ఉన్నాని, తనకు అక్కడ రెండే విషయాలు ఎంతో ఆనందాన్నిస్తాయని చెప్పారు. వీటిలో ఒకటి అక్కడ ఉన్న నిరంతర గ్రంథాలయ సౌకర్యం ఒకటిగాపేర్కొన్నారు. 1989లోనే ఆ గ్రంథాలయం నిరంతరం విద్యార్థులకు అందుబాటులో ఉంటుందని గుర్తుచేశారు. దీని ప్రగతిలో అక్కడి ఉద్యోగులు కూడా ముఖ్య భూమిక పోషిస్తున్నట్టు గుర్తుచేశారు. ఆంధ్రాయూనివర్సిటీలోని డాక్టర్ వివిఎస్.కృష్ణా లైబ్రరీ దేశంలోనే పేరెన్నికగన్నదని కొనియాడారు. ప్రస్తుత లైబ్రేరియన్ ఆచార్య విశ్వేశ్వరరావు అంకిత భావంతో పనిచేస్తూ లైబ్రరీని మరింత ప్రగతిపథంలోకి తీసుకువెళ్తున్నట్టు ప్రశంసించారు. డాక్టర్ వివిఎస్.కృష్ణా లైబ్రేరియన్ ఆచార్య కె.విశ్వేశ్వరరావు మాట్లాడుతూ ఈ లైబ్రరీలో ఎన్నో అమూల్యమైన గ్రంథాలు విద్యార్థులు,పరిశోధకులకు అందుబాటులో ఉన్నాయన్నారు. లైబ్రరీసైన్స్ పితామహులుగా కీర్తినొందిన డాక్టర్ ఎస్ఆర్.రంగనాథన్ ఐదు న్యాయ సంబంధిత నియమావళిని ప్రవేశపెట్టి దేశంలోనే ప్రత్యేక గుర్తింపు పొందారని కొనియాడారు. ఇక్కడ చదువుకున్న ఎందరో మేధావులు ఖండాంతరాల్లో విభిన్న రంగాల్లో ప్రగతిపథంలో పయనిస్తున్నారని పేర్కొన్నారు.డాక్టర్ వివిఎస్.కృష్ణా లైబ్రరీ ప్రగతిలో వర్సిటీ ఉపకులపతి ఆచార్య పివిజిడి.ప్రసాదరెడ్డి విశేషంగా కృషిచేస్తున్నారని చెప్పారు. అనంతరం రిజిస్ట్రార్ ఆచార్య కృష్ణమోహన్‌ను దుశ్శాలువా కప్పిఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో వర్సిటీలోని లైబ్రరీసైన్స్ విభాగాధిపతి ఆచార్య ధనరాజ్, లైబ్రరీ సిబ్బంది పాల్గొన్నారు.



*43 వ వార్డు వద్ద పాత పోర్ట్ క్వార్టర్స్ వద్ద ఐరన్ ఓర్ డంపింగ్ జరుగుతుంది దీని వల్ల కాలుష్యం పెరిగిపోతుందని గ్రహించి స్థానిక టిడిపి 43వార్డు ప్రెసిడెంట్ దీనిని గ్రహించి వెంటనే నిరసనకు దిగారు. నిరసనలో పాల్గొన్న పశ్చిమ నియోజకవర్గ శాసనసభ్యులు పి.జి.వి.ఆర్ నాయుడు ( గణబాబు) గారు 43 వార్డు ప్రెసిడెంట్ సరగడం. రాజశేఖర్, సెక్రెటరీ కాండ్రేగుల వెంకటరావు, రాపేటి జోగినాయుడు, తదితరులు పాల్గొన్నారు.*

# వార్డు వాలంటీర్లు సేవాదృక్పధంతో విధులు నిర్వర్తించాలి

## - రాష్ట్ర మున్సిపల్ పరిపాలన, పట్టణాభివృద్ధిశాఖామాత్యులు బోత్స సత్యనారాయణ





విశాఖపట్నం : వార్డు వాలంటీర్లు సేవాదృక్పధంతో విధులు నిర్వర్తించాలని రాష్ట్ర మున్సిపల్ పరిపాలన, పట్టణాభివృద్ధి శాఖమాత్యులు బోత్స సత్యనారాయణ పేర్కొన్నారు. ఏ.యు కన్వెన్షన్ హాలులో మూడురోజుల వార్డు వాలంటీర్ల శిక్షణ ముగింపు కార్యక్రమానికి మంగళవారం ఆయన ముఖ్య అతిధిగా హాజరైనారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ జివియంసి పరిధిలో 8390 మంది శిక్షణా కార్యక్రమానికి హాజరైనారని, ఎంతో చురుకుగా వ్యవహరిస్తున్నారని పేర్కొన్నారు. ప్రజల గుమ్మం చెంతకే నవరత్నాలు అందజేసే ఉద్దేశంతో రాష్ట్ర ముఖ్యమంత్రి వై.యస్.జగన్ లక్ష్యంగా వెల్లడించారు. ప్రజలకు - ప్రభుత్వానికి వారధులుగా వాలంటీర్ వ్యవస్థగా పేర్కొన్నారు. సంక్షేమ అభివృద్ధి కార్యక్రమాలను ప్రజలకు చేరవేయడం లక్ష్యంగా తెలిపారు. వార్డు వాలంటీర్లు పథకాలపై సమగ్ర అవగాహన పెంపొందించుకోవాలని సూచించారు. రాష్ట్ర పర్యాటక, సాంస్కృతిక, యువజన వ్యవహారాల శాఖమాత్యులు ముత్తంశెట్టి శ్రీనివాసరావు మాట్లాడుతూ ప్రజల అవసరాలు గుర్తించి వారికి సహకరించలలాని పేర్కొన్నారు. ప్రతి వార్డు వాలంటీరు నిష్పక్షపాతంగా, అవినీతిరహితంగా సేవలందించడం ద్వారా ప్రజలలో మంచి పేరు చేచ్చుకోవాలని కోరారు. పార్లమెంటు సభ్యులు యం.వి.వి సత్యనారాయణ, వి.యం.ఆర్.డి.ఏ ఛైర్మన్ ద్రోణంరాజు శ్రీనివాసరావు, గాజువాక శాసనసభ్యులు తిప్పలనాగిరెడ్డి, అనకాపల్లి శాసనసభ్యులు గుడివాడ అమర్‌నాధ్ తదితరులు ప్రసంగించారు.

జిల్లా కలెక్టర్ వి.వినయ్‌చంద్ మాట్లాడుతూ ఆగష్టు 15వ తేదిన గ్రామ, వార్డు వాలంటీర్ల వ్యవస్థను లాంఛనంగా ముఖ్యమంత్రి జగన్ ప్రారంభిస్తారని వివరించారు. ఆయా నియోజకవర్గాలలో శాసనసభ్యులు, నియోజకవర్గ కేంద్రాలలో మంత్రులు ప్రారంభిస్తారని తెలిపారు. 16 నుమడి 23 వరకు వాలంటీర్లకు కేటాయించిన గృహస్తులతో పరిచయ కార్యక్రమం, 26 నుండి 30వ తేది వరకు ముఖ్యమంత్రి ఫ్లాగ్‌షిప్ ప్రోగ్రాం 25 లక్షల పేదలకు ఇళ్ళ పట్టాల సర్వే చేపట్టాల్సి ఉంటుందని వెల్లడించారు. సెప్టెంబరు 1 నుండి 10వ తేది వరకు పింఛన్లను లబ్దిదారుల ఇంటికి బట్వాడా చేయాలని, రేషన్ అందజేత కార్యక్రమాన్ని పైలట్ పథకం క్రింద శ్రీకాకుళంలో శ్రీకారం చూడతారని పేర్కొన్నారు. అక్టోబరు 2 నుండి వార్డు సచివాలయాల ద్వారా వై.యస్.ఆర్.భరోసా, ఆసరా, అమ్మఒడి పథకాల అమలు ఉంటుందని పేర్కొన్నారు. అవినీతిరహితంగా, పారదర్శకంగా ప్రజల మన్ననలు పొందాలని అభిలషించారు. జివియంసి కమిషనర్ డా.జి.సృజన కార్యక్రమానికి అధ్యక్షతవహిస్తు వాలంటీర్లు ప్రజలకు - ప్రభుత్వానికి సంధాన కర్తలుగా వ్యవహరించాలని పేర్కొన్నారు. వార్డు సచివాలయ కార్యదర్శులతో సమన్వయంతో పనిచేయాలని కోరారు. ఒక్కో వాలంటీర్ 50 నుండి 100 గృహాలకు సేవలందించాలని పేర్కొన్నారు. నియోజకవర్గ ప్రతినిధులు అక్కరమాని విజయనిర్మల, వంశీక్రిష్ణ శ్రీనివాస్, మళ్ళ విజయప్రసాద్, కె.కె.రాజు తదితరులు పాల్గొన్నారు. డిప్యూటి ప్రాజెక్టు డైరక్టర్ బి.వి.రమణ వ్యాక్యాతగా వ్యవహరించగా పి.డి వై.శ్రీనివాసరావు వందన సమర్పణగావించారు. తొలుత ఎంపికైన వార్డు వాలంటీర్ల అభిప్రాయలను మంత్రి బోత్స అడిగి తెలుసుకొన్నారు.

రోజుకి రూ. 25/- మాత్రమే
Size 1x3
విజయభాను క్లాసిఫైడ్స్
Minimum 7 days
సంప్రదించవలసిన ఫోన్ నెంబర్ : 2564353, 2569004

# మీ సేవా కేంద్రాలు కిటకిట



కోటవురట్ల : మండల కేంద్రం లోని మీ సేవ కేంద్రాలు జనంతో కిటకిటలాడుతుంది. రేషన్ లబ్ధిదారులు కార్డులకు ఈకేవైసి చేయాలని ప్రభుత్వం ఆదేశించడంతో కొద్ది రోజులుగా ఈ ప్రక్రియ చురుగ్గా సాగుతుంది. రోజు పెద్ద సంఖ్యలో వివిధ గ్రామాల నుంచి వచ్చి ఈకేవైసి చేయించుకుంటున్నారు. అయితే సర్వర్ తరచూ మొరాయిస్తుండటంతో తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. మండలంలో సుమారు 500 మందికి పైబడి ఈకేవైసి కాలేదని తెలిసింది.

ASTROLOGY
శ్రీశ్రీ కాణిపాకం స్వామి జ్యోతిష్యా/వాస్తు సమస్యలకు 25 సం॥రాలుగా సరైన పరిష్కారములు సూచిస్తున్నారు. అవసరమైన వారు పర్సనల్ అపాయింట్‌మెంట్ కొరకు ఈ ఫోన్ నెంబర్‌ను సంప్రదించవలెను.
9393110416



అనంతగిరి ఎమ్‌యన్ఆర్‌జియస్ కార్యాలయంలో రిజిష్టర్ తనిఖీ చేస్తున్న ఏపిడి లచ్చన్న

## అనంతగిరి మండలంలో
# ప్రజలందరికీ ముఖ్య విజ్ఞప్తి
## తహశీల్ధార్ వెంకట వరప్రసాద్



అనంతగిరి : 5సంవత్సరాల లోపు పిల్లలకు ప్రస్తుతం బయో మెట్రిక్ అవ్వట్లేదు..వాళ్లకు ekyc చేయడానికి ఒక్కటే మార్గం: అది ఏమంటే : పిల్లల ఆధార్ నెంబర్ కి వాళ్ల తండ్రి లేదా తల్లి యొక్క ఫోన్ నెంబర్‌ని లింక్ చేసుకోవాలి. లింక్ చేయుటకు మీసేవ రుసుము 15 రూపాయలు..లింక్ చేసుకున్న తరువాత మీసేవ లొనే ekyc చేయవచ్చు. ఎలాగంటే మీసేవ కేంద్రానికి వెళ్లి పిల్లాడి యొక్క ఆధార్ నెంబర్‌ని మీసేవ యొక్క ekyc ఆప్షన్‌లో ఎంటర్ చేస్తే తల్లి లేదా తండ్రి యొక్క మొబైల్‌కి OTP వస్తుంది.ఆ OTP ని ఎంటర్ చేస్తే ekyc పూర్తి అయినట్టు.

ekyc error codes:

1. K 100 వస్తే ఆధార్ సెంటర్ పోయి ఆధార్ మళ్లీ తీసుకోవాలి లేక వేలిముద్రలు అప్డేట్ చేసుకోవాలి
2. 10 N వస్తే అందరివి ఆధార్ లు %వసఎఎ% అయిపోయినట్లు
3. OE9 వస్తే కుటుంబ సభ్యులు ప్రజాసాధికారిక సర్వే చేసుకోలేదు అని అర్ధం (pss survey) వీళ్లు ప్రజాసాధికార చేసుకోవాలని తెలియజేయండి.

# సత్తమ్మతల్లి జాతరకు ఏర్పాటు పూర్తి



అనకాపల్లి : ప్రసిద్ధి చెందిన అనకాపల్లి శ్రీశ్రీశ్రీ సత్తమ్మతల్లి అమ్మవారి జాతర ఈ నెల 14న బుధవారం అత్యంత వైభవంగా జరగనున్నది. ప్రతి ఏటా శ్రావణ మాసంలో జరిగే అమ్మవారి జాతరకు విస్తృత ఏర్పాట్లు జరిగాయి. ఆలయ ప్రాంగణంలోని రోడ్లన్నీ విద్యుత్ దీపాల అలంకరణలతో సర్వాంగ సుంద రంగా నిర్వహకులు తీర్చిదిద్దారు. జాతర సందర్బంగా దాసరి గెడ్డరోడ్డులో వేంచేసిన అమ్మవారి ఆలయం వద్ద ఉదయం 6 గంటల నుంచి ప్రత్యేక పూజలు, భజనలు, వివిధ ఆధ్యాత్మిక కార్యక్రమాలు, సాయంత్రం 4 గంటల నుంచి పోటాపోటీ సేవలు, నేల వేషాలు మొదలగు సాంస్కృతిక కార్యక్రమాలు జరుగుతాయి. సాయంత్రం 6 గంటలకు అమ్మవారి ఘటాలు (కుంబాలు) అనుపు ఊరేగింపు అమ్మవారి ఆలయం నుంచి రేబాక వరకు జరుగుతుంది. అదే విధంగా రాత్రి 9 గంటలకు శ్రీసత్తమ్మతల్లి అమ్మవారి ఆలయం రోడ్డులో డాన్స్ బేబీ డాన్స్, మార్టేరు డూప్ బాబా డూప్, మిమిక్రీ, ఇంకా పలు సాంస్కృతిక కార్యక్రమాలు జరుగుతాయని. భక్తుల దర్శనార్ధం రాత్రి 12 గంటల వరకు అమ్మవారి ఆలయం తెరచి ఉంటుందని, ఈ సందర్బంగా భారీ ఎత్తున బాణా సంచా ప్రదర్శన జరుగుతుందని దేవస్థాన అధ్యక్షుడు విల్లూరి త్రినాధరావు కార్యదర్శి దాడిఅప్పారావు కన్వీనర్ బొడ్డేడ మోహనరావు సంయుక్త ప్రకటనలో తెలిపారు.

# జి.కోడూరులో తీరిన విద్యుత్ కష్టాలు

మాకవరపాలెం : మాకవరపాలెం మండలంలోని జి.కోడూరులో రైతుల విద్యుత్ కష్టాలు తీరాయి. ఇక్కడ ట్రాన్స్‌ఫారం సంబంధించిన కేబుల్ పాడై నెల రోజులుగా విద్యుత్ సరఫరా లేక రైతులు ఇబ్బందులు పడ్డారు. వర్షాదారంపై ఆధారపడ్డ వీరు సకాలంలో వర్షాలు లేక, కనీసం పొలాలకు మోటార్ల నీటి ద్వారానైనా తడులు అందించాలని ఆశించినా ఫలితం లేక ఆందోళన చెందేవారు. ఈ సమస్యలపై స్పందించిన ఆ శాఖ ఏఈ అహ్మద్ వెంటనే స్పందించి ట్రాన్స్‌ఫారంకు కొత్త కేబుల్ అమర్చి విద్యుత్ సౌకర్యాన్ని పునరుద్ధరించారు. దీంతో రైతులు ఆనందం వ్యక్తం చేస్తున్నారు.

## కార్డుదారులకు
# ఈకేవైసి నమోదు తప్పనిసరి

మాకవరపాలెం : ప్రభుత్వ సంక్షేమం పథకాలు అర్హులందరికీ అందాలంటే ఈకేవైసి చేయించుకోవాలని తహశీల్దార్ రాణీఅమ్మాజి సూచించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ అన్ని రేషన్ షాపుల్లో ఈకేవైసి నమోదు చేస్తున్నట్టు చెప్పారు. ఇందులో భాగంగా మాకవరపాలెం, రాచపల్లి, తామరం రేషన్ డిపోలను తనిఖీ చేశారు. మాకవరపాలెంలో పంచాయతీ కార్యదర్శి శివరామ్, డీలర్ గుప్తా ఆధ్వర్యంలో ఇంటింటికి వెళ్లి ఈకేవైసి నిర్వహించారు. మండలం లోని డీలర్లు అంతా కార్డుదారులకు ఈ విషయంలో చైతన్యం కలిగించాలని తహశీల్దార్ సూచించారు.



విజయవాడలో మంగళవారం జరిగిన తెలుగుదేశం పార్టీ రాష్ట్రస్థాయి విస్తృత సమావేశంలో పాల్గొన్న తెలుగుదేశం పార్టీ నాయకులు మరియు విశాఖ దక్షిణ నియోజకవర్గ శాసనసభ్యులు వాసుపల్లి గణేష్‌కుమార్.

## స్వతంత్ర దినోత్సవ ఏర్పాట్లు పరిశీలించిన మంత్రి మల్లాడి

యానాం : కేంద్రపాలిత ప్రాంతమైన యానం నియోజక వర్గం లోని ఈనెల 15వ తేదీన జరగనున్న స్వతంత్ర దినోత్సవ ఏర్పాట్లను పుదుచ్చేరి ఆరోగ్యశాఖ మంత్రి మల్లాడి కృష్ణారావు మంగళవారం సాయంత్రం పరిశీలించారు స్థానిక జి.ఎం.సి.బాలయోగి క్రీడా మైదానంలో జాతీయపతాకాన్ని పుదుచ్చేరి ఆరోగ్య శాఖ మంత్రి మల్లాడి కృష్ణారావు ఆవిష్కరించనున్నారు దానికి సంబంధించిన ఏర్పాట్లను పరిపాలనాధికారి శివరాజ్ మీన తదితర అధికారులతో కలిసి పరిశీలించారు.

# ఘనంగా తైలాభిషేక పండగ

పెద్దాపురం : పెద్దాపురం-జగ్గంపేట రోడ్డులో గల పరిశుద్ధాత్మ, మినిస్ట్రీస్ సోమవారం తైలాభిషేక పండుగ ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే చినరాజప్ప పాల్గొని, క్రీస్తు బోధనలు అందరికి అనుసరణీయమని, క్రీస్తు చూపిన మార్గంలలో ప్రతి ఒక్కరూ నడుచుకోవాలని కోరారు.

అనంతరం దైవజనులు చేతులు మీదుగా తైలాభిషేకం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో దైవ జనులు డానియల్ వర ప్రసాద్, రౌతు సూరిబాబు, టీడీపీ నాయ కులు, కార్యకర్తలు, పలువురు అభిమానులు పాల్గొన్నారు.

## ఎదురెదురుగా వస్తున్న ద్విచక్రవాహనాలు ఢీ కొని ఇరువురికి గాయాలు

చోడవరం : బుచ్చియ్యపేట మండలం కె.పి. అగ్రహారం ప్రధాన రహదారిలో ఎదురెదురుగా వెలుతున్న రెండు ద్విచక్రవాహనాలు ఢీకొన్న ప్రమాదంలో జి.వరహాలమ్మ అనే వృద్దురాలు కాలుకు, ఎన్.చిరంజీవి అనే యువకునికి తీవ్ర గాయాలయ్యాయి.

# వాటర్‌షెడ్ పనులు శరవేగంగా జరగాలి
## మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం సిబ్బందితో ఏపీడీ లచ్చన్న



ఆనంతగిరి : మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం ఏపీడీ లచ్చన్న మంగళ వారం మండలకేంద్రంలో ఎంజి ఎన్ఆర్‌జిఏ కార్యాలయంలో రికార్డులు పరిశీలించారు. అక్కడి సిబ్బంది తో సమావేశమై మండలంలో జరుగుతున్న వాటర్ షెడ్ పనులు శరవేగంగా పూర్తి అవ్వాలని, ప్రొడక్టివిటి సిస్టం ఇంప్రూమెంట్ జరగాలని సిబ్బంది కి ఆదేశాలు జారీ చేశారు. అలాగే మండలంలో వాటాషేడ్ కై 8 కోట్లు మంజూరు అయితే ఇప్పటికి కేవలం 4 కోట్లే ఖర్చు అయ్యిందని మండలంలో మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం పనులు నత్తనడకన జరుగు తున్నాయని రైతులకు రాయితీ ద్వారా పవర్ టిల్లర్, టెంట్స్ ఈ పథకంద్వారా త్వరలో రైతులకు అంద చేయ వలసి ఉందని వారన్నారు అనంతరం క్షేత్రస్థాయి తనిఖీ నిమిత్తం గంగవరం, గొట్లపాడు, చిమిడిపల్లి జెండగరువు పర్యటించి వాటర్ షెడ్ నిర్మాణ పనులనుపరిశీలించారు. ఆయనతో పాటు వాటార్షేడ్ పిఓ శ్రీకాంత్ మరియు సిబ్బంది పాల్గొన్నారు.

# పాఠశాల మరుగుదొడ్ల మరమ్మతులకు రూ.10వేల సాయం



రూ.10వేల ఆర్ధిక సహాయాన్ని అందిస్తున్న దృశ్యం

నర్సీపట్నం : రోటరీ క్లబ్ సభ్యులు ప్రముఖ వ్యాపారి అయిన పెనుగొండ వినోద్ జన్మదినం సందర్భంగా ఐదు రోడ్ల కూడలిలో గల వినాయకుని దేవాలయంలో పేదలకు అన్న సమారాధన మంగళవారం కార్యక్రమం నిర్వహించారు. అలాగే నర్సీపట్నం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల(మెయిన్)లో మరమ్మత్తుల కొరకు రూ.10వేల ఆర్ధిక సహాయాన్ని అందజేశారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఎన్. సాల్మన్ రాజు ఇలాంటి కార్యక్రమాలు చేయడం వల్ల పాఠశాల అభివృద్ధికి ఎంతో ఉపయోగపడుతుందన్నారు.

ఈ సందర్భంగా వీరికి ప్రిన్సిపాల్ పెనుగొండ వినోద్‌కు కృతజ్ఞతలు తెలిపారు. అదే విధంగా ఏరియా ఆసు పత్రిలో 120 మంది రోగులకు రొట్టెలు, ప్రసూతి వార్డుకు 34 దుప్పట్లు అందజేశారు. ఈ కార్యక్రమంలో రోటరీ క్లబ్ సభ్యులు పాల్గొన్నారు.

# హమాలీలకు అన్యాయం జరిగితే సహించం



అనకాపల్లి : మండలంలోని శంకరం గ్రామం వద్ద ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర బేవరేజెస్ కార్పొరేషన్ లిమిటెడ్ ఐ ఎం ఎల్ డిపోలో రోజువారి హమాలీలుగా పనిచేస్తున్న స్థానికుల ను తొలగించడం అన్యాయమని తక్షణమే తొలగించిన హమాలీలును పనిలో చేర్చకపోతే ఉద్యమం ఉధ ృత రూపం దాలుస్తుందని, అనే జై అనకాపల్లి సేన అధ్యక్షుడు కొణతాల సీతారాం యాజమాన్యాన్ని హెచ్చరించారు. అకారణంగా తొలగించిన కార్మికులను వెంటనే విధుల్లోకి తీసుకోవాలని డిమాండ్ చేస్తూ శ్రీ నూకాంబి కా అభయ ఆంజనేయ ముఠా యూనియన్ ఆధ్వర్యంలో చేపట్టిన ధర్నా మంగళవారం 9 వ రోజుకు చేరుకుంది. కాగా వీరి నిరసన ధర్నా కు జై అనకాపల్లి సేన అధ్యక్షుడు కొణతాల సీతా రాం తన సంఘీభావం ప్రకటించారు. ఈ సందర్భం గా కార్మికుల సమస్యలను, వారిని తొలగించి వారి స్థానం లో ఆనంద పురం డిపో పరిధిలోని కార్మికుల ను చేర్చు కొని వీరికి చేసిన అన్యాయాన్ని సీతారాం ద ృష్టికి తీసుకెళ్లారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ స్థానికుల కే 75 శాతం ఉద్యోగాలు ఇవ్వాలని ముఖ్యమంత్రి జగన్ జీవో తీసుకొస్తే దానికి విరుద్ధంగా డిపో లో యాజమాన్యం బయట ప్రాంతాల వారిని పనిలో చేర్చుకోవడంతగదన్నారు. జిల్లాలో ఉన్న 3 డిపో ల లో ఆనంద పురం, జెర్రి పోతుల పాలెం డిపోల లో స్థానిక కు ప్రాధాన్యత ఇస్తే ఇక్కడ మాత్రం స్థానిక కార్మికుల ను తొలగించి 34 మంది ఇతర ప్రాంతాల కు చెందిన కార్మికుల ను ఏ విధంగా పని లో చేరుకుంటారు అని ప్రశ్నించారు. 80 మంది కార్మికుల యూనియన్ లో 60 శాతం స్థానికుల కు, 40 శాతం బయట ప్రాంతాలకు చెందిన వారిని తీసుకోవాలని నియమాలు ఉన్నప్పటికీ, కేవలం డిపో 3 లో పదవ తరగతి అర్హత పై ఇంటర్వ్యూ లు నిర్వహించి ఆనంద పురం డిపో పరిధిలో గల 34 మంది ఇతర ప్రాంతాల కు చెందిన కార్మికుల ను ఏ విధంగా పని లో చేరుకుంటారు అని ప్రశ్నించారు. 80 మంది కార్మికుల యూనియన్ లో 60 శాతం స్థానికుల కు, 40 శాతం బయట ప్రాంతాలకు చెందిన వారిని తీసుకోవాలని నియమాలు ఉన్నప్పటికీ, కేవలం డిపో 3 లో పదవ తరగతి అర్హత పై ఇంటర్వ్యూ లు నిర్వహించి ఆనంద పురం డిపో పరిధిలో గల 34 మంది ని చేర్చుకోవడాని ఆయన తప్పుబట్టారు. హమాలీ ల కు విద్యార్హత ఉండదని దేహ దారుఢ్యము ఉంటే సరిపోతుంది కదా అని ప్రశ్నించారు. కూలీ డబ్బులు చెల్లింపులో తేడాలు, ప్రతీ కార్మికుడు కి లారీ బ్రేక్ కింద వచ్చే 500 రూపాయలు, షాప్ యజమానులు చెల్లించే 1500 రూపాయలు కార్మికులకు ఇవ్వకుండా యాజమాన్యం వారి కష్టాలను దోచుకొనే చర్యలను ప్రశ్నించిన కారణం గానే యాజమాన్యం కార్మికులను తొలగించి కక్ష్య సాధింపు చర్యలకు దిగింది అని వీరికి న్యాయం జరిగే వరకు జై అనకాపల్లి సేన అండ గా ఉంటుందని, స్థానిక ఎమ్మెల్యే తక్షణమే కార్మికుల పక్షాన నిలబడి న్యాయం జరిగేలా చూడాలని, సమస్య పరిష్కారం కాకపోతే జై అనకాపల్లి సేన పోరాటం చేసేందుకు సిద్ధంగా ఉందని సీతారాం ప్రభుత్వాన్ని, యాజమాన్యాన్ని హెచ్చరించారు.

## పారిశుధ్య కార్మికుల వేతనాలు చెల్లించాలి



నాతవరం : నాతవరం మండలంలో పంచాయితీ పారిశుద్య కార్మి కులకు వేతన బకాయిలును వెంటనే చెల్లించాలని, ప్రభు త్వం ప్రక టించిన రూ.18వేల వేతనాలను వెంటనే అమలు చేయాలని కోరుతూ మంగళవారం సిఐటియు డివిజన్ ప్రధాన కార్యదర్శి అడిగర్ల రాజు ఆధ్వర్యంలో నాతవరం ఎంపిడిఒ యాదగిరీ శ్వరరావుకు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా రాజు మాట్లాడుతూ కార్మికులకు ఇఎస్ఐ, పిఎఫ్ సౌకర్యం కల్పిం చాలని, కార్మికులకు యూనిఫారం, కొబ్బరి నూనె, సబ్బులు ఇవ్వా లన్నారు. రెండు నెలల నుండి నిలిపి వేసిన సంపద కేంద్రాన్ని తెరిచి కార్మికులకు ఉపాధి కల్పించాలన్నారు.

# గ్రామ వాలంటీర్లు ప్రజలకు, గ్రామ సచివాలయానికి మధ్య వారధిగా నిలచి ప్రభుత్వ పధకాల అమలులో కీలక పాత్ర పోషిస్తారు : సీఎం వైఎస్.జగన్‌మోహన్‌రెడ్డి

విశాఖపట్నం : గ్రామ వాలంటీర్లు ప్రజలకు, గ్రామ సచివాలయానికి మధ్య వారధిగా నిలచి ప్రభుత్వ పథకాల అమలులో కీలక పాత్ర పోషిస్తారని ముఖ్యమంత్రి వై.ఎస్. జగన్ మోహన్ రెడ్డి తెలిపారు. మంగళవారం నాడు ఆయన సచివాలయం నుంచి జిల్లా కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్సు నిర్వహించారు. ఈ సందర్భముగా మాట్లాడుతూ ఆయన ప్రభుత్వ కార్యక్రమాలపై, విధానాలపై వాలంటీర్లకు సరైన శిక్షణ ఇచ్చి, అవగాహన కల్పించి ప్రభుత్వానికి మంచి పేరు తెచ్చే విధంగా పనిచేసేలా తీర్చిదిద్దాలని పిలుపునిచ్చారు. ఆగస్టు 15వ తేదీన రాష్ట్ర వ్యాప్తంగా అన్ని మండల కేంద్రాలలో గ్రామ వాలంటీర్ల వ్యవస్థ ప్రారంభ కార్యక్రమం జరుగుతుందని తెలిపారు. అలాగే గ్రామ సచివాలయాలలోని 1,36,000ల ఉద్యోగాలకు 22 లక్షల మంది అభ్యర్ధులు పోటీ పడుతున్నారని, ఈ పోటీ పరీక్షను పకడ్బందీగా, పారదర్శకంగా నిర్వహించాలని కోరారు. మహాత్మా గాంధీ జయంతి అయిన అక్టోబరు 2వ తేదీన గ్రామ సచివాలయాలు ఏర్పడుతాయని తెలిపారు. స్పందన కార్యక్రమానికి విశేషమైన స్పందన వస్తున్నదని ప్రజలు ప్రభుత్వం మీద నమ్మకముతో సమస్యలు పరిష్కారమవుతాయనే ఆశతో ప్రభుత్వం దృష్టికి తీసుకువస్తున్నారని, దీనికి తగినట్లుగా అధికార





యంత్రాంగం, తమ కుటుంబ సమస్యల పట్ల ఎంత బాధ్యత , శ్రద్ధ తో పని చేస్తారో అంతే బాధ్యత, శ్రద్ధతో ప్రజా సమస్యల పరిష్కారానికై పాటుపడాలని ఆయన తెలిపారు . ప్రజలకు మనం సేవకులమని జవాబు దారీ తనంతో కర్తవ్యాలను నిర్వహించాలని తెలిపారు. కలెక్టర్లు, ఎస్.పి.లు, యం.ఆర్.ఓ.లు, ఎస్.ఐ.లు, ఇతర అధికారులు బాగా పనిచేస్తు న్నారని ప్రజలలో అసంతృప్త స్థాయి ఒక శాతం కన్నా తక్కువకు తీసుకురావడానికి కృషి చేయాలని తెలిపారు. మన లక్ష్యం బాగా పనిచేయడం కాదని ఉత్తమంగా పనిచేయడం కావాలని తెలిపారు. ఇళ్ల స్థలాల కోసం గ్రామానికి దగ్గరలో, ఆవాస యోగ్యమైన ప్రాంతాలను గుర్తించి అక్కడి ప్రభుత్వ స్థలాలను, అసైన్డ్ స్థలాలను లేఅవుట్ చేయడానికి ప్రణాళికలు రూపొందించాలని, ప్రభుత్వ భూమి లభ్యం కాని చోట ప్రైవేటు భూములను కొనుగోలు చేయాలని తెలిపారు. అర్హులైన ఏ ఒక్క లబ్ది దారుడిని వదిలేయ కుండా రానున్న ఉగాదికి రాష్ట్ర వ్యాప్తంగా 25 లక్షల ఇళ్ల స్థలాలు పంపిణీ చేయనున్నట్లు ఆయన తెలిపారు. గతంలోఇసుక అవినీతికి ఆదాయ మార్గంగా మారిం దని, తమ ప్రభుత్వం సులభంగా పారదర్శకంగా ఇసుక లభించేలా పాలసీని తీసుకువస్తున్నట్లు తెలిపారు. సెప్టెంబరు 5వ తేది నాటికి రాష్ట్ర వ్యాప్తంగా 203 ఇసుక రీచ్ లు నిర్వహించడానికి , శాండ్ డిపోలు ఏర్పాటు చేసి, ప్రజలు అక్కడే పర్మిట్లు తీసుకొని ఆ డిపోల నుంచి ఇసుకను తరలించే విధంగా సన్నద్ధం కావాలని కలెక్టర్లను, ఎ.పి.యం.డి.సి.ని కోరారు. జిల్లా కలెక్టరు వి.వినయ్ చంద్ మాట్లాడుతూ విశాఖపట్నం జిల్లాలో నేవీ, పరిశ్రమలు,రియల్ ఎస్టేట్ లాంటి బల్క్ కంస్యూమర్స్ వున్నారని ప్రస్తుతం ఇసుకని శ్రీకాకుళం జిల్లా నుంచి తరలిస్తున్నారని తెలిపారు . ఇంకా నగరంలో శాండ్ డిపోల కోసం స్థలం ఎంపిక చేశామని, వాటిలో ఇసుక నిలువ చేసి వినియోగ దారులకు అందుబాటులోకి తెస్తామని తెలిపారు.





LOSS OF PASSPORT
I, IMANDI PAVAN, S/O IMANDI SRINIVASA RAO, Residing at Door No. 45-42-11, F.No. 201, 2nd Floor, ESPEE KUTEER APTS, Akkayyapalem, Visakhapatnam hereby inform the public that while shifting my house from Dwarakanagar to Akkayyapalem, Visakhapatnam, I have lost passport vide No. L6549349, issued on 19th Dec., 2013 at Visakhapatnam, valied upto 18th Dec., 2023.
If any one found please call me
7989328038

# నాయీ బ్రాహ్మణుల సంక్షేమానికి ప్రభుత్వం కృషి


## నర్సీపట్నం ఎమ్మెల్యే ఉమాశంకరగణేష్


మాట్లాడుతున్న నర్సీపట్నం ఎమ్మెల్యే గణేష్

నర్సీపట్నం : నాయీ బ్రాహ్మణుల సంక్షేమానికి ప్రభుత్వం కృషి చేస్తుందని నర్సీపట్నం ఎమ్మెల్యే పెట్ల ఉమాశంకరగణేష్ అన్నారు. మంగళవారం స్థానిక ఎన్జీవో హోమ్‌లో నర్సీపట్నం మున్సిపాలిటీ శ్రీనూకాంబిక నాయి బ్రాహ్మణ సంఘం శ్రీ సిద్ధి వినాయక నాయీబ్రాహ్మణ యువజన సంక్షేమ సంఘం పెద్ద బడ్డేపల్లి వారి ఆధ్వర్యంలో ఎమ్మెల్యే గణేష్‌ను ఘనంగా సన్మానం నిర్వహించారు. ఈ సందర్భంగా జరిగిన సమావేశంలో ఎమ్మెల్యే మాట్లాడుతూ నాయీ బ్రాహ్మణ సంక్షేమానికి ముఖ్యమంత్రి జగన్ మోహన్‌రెడ్డి కృషి చేస్తున్నారన్నారు. దీనిలో భాగంగా సంవత్సరానికి రూ.10వేల చొప్పున ఆర్థిక సహాయం అందజేయ నున్నట్లు తెలిపారు. నాయీ బ్రాహ్మణుల సమస్యలు దశల వారీగా పరిష్కరించడానికి కృషి చేస్తానని చెప్పారు. నర్సీపట్నం నియోజక వర్గంలో నాయీ బ్రాహ్మణులకు కళ్యాణ మండపం నిర్మిస్తామని గణేష్ హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో వైసిపి మున్సిపాలిటీ అధ్యక్షుడు కోనేటి రామకృష్ణ, వైసీపీ నాయకులు గుడిబండ నాగేశ్వరరావు, విశాఖ రూరల్ జిల్లా ప్రధాన కార్యదర్శి తుంపాల శంకరరావు, వర్కింగ్ ప్రెసిడెంట్ కంపాటి సూర్య ప్రసాద్, సహాయ కార్యదర్శి గోవాడ రాజేశ్వరరావు, శ్రీనూకాంబిక నాయి బ్రాహ్మణ సేవా సంఘం అధ్యక్షులు రాజానా అప్పలరాజు, ఎస్.రమణ, దార్లపూడి తాతబ్బాయి, గోవాడ నాగరాజు, గులిమి సతీష్, సిద్ధి వినాయక నాయి బ్రాహ్మణ యువజన సంక్షేమ సంఘం అధ్యక్షులు పానకలపల్లి చిరం జీవి, పెద్దపల్లి శ్రీను, తుంపాల సత్తిబాబు తదితరులు పాల్గొన్నారు.

# నాతవరం గ్రంధాలయాధికారిగా కన్నబాబు

నాతవరం : నాతవరం గ్రంధాలయాధికారిగా ఆర్.కన్నబాబు బాధ్యతలు చేపట్టారు. ఈయన గతంలో మాడుగుల గ్రంధాలయాధికారిగా పని చేసి ఇక్కడకు బదిలీపై వచ్చారు. ఇక్కడ ఇప్పటి వరకు పని చేసిన ఎస్.వరలక్ష్మి రోలుగుంట మండలంకు బదిలీ అయ్యారు. ఈ సందర్భంగా కన్నబాబు మాట్లాడుతూ నాతవరం గ్రంధాలయంలో 6300 పుస్తకాలు ఉన్నాయని, గ్రూపు-1, 2 సివిల్ అందుబాటులో ఉన్నాయని, పోటీ పరీక్షలకు ఇవి ఎంతో ఉపయోగపడతాయన్నారు. ప్రస్తుతం వర్షాల కారణంగా గ్రంధాలయం పూర్తిగా కారిపోతుందన్నారు. దీంతో పాఠకులు ఇబ్బందులు పడుతున్నారన్నారు. పెచ్చులు ఊడిపడి పాఠకులపై పడే ప్రమాదం ఉందన్నారు. వర్షాలకు పుస్తకాలు తడిచిపోతున్నాయని, ప్యాన్లలో వర్షం నీరు చేరి కాలిపోతున్నాయని చెప్పారు. దీనిపై శాఖ ఉన్నతాధికారులు స్పందించి నిధులు మంజూరు చేస్తే బాగుంటుందని ఆయన అభిప్రాయం వ్యక్తం చేశారు.


నాతవరం గ్రంధాలయాధికారిగా బాధ్యతలు చేపట్టిన కన్నబాబు

# రెవెన్యూ సమస్యలు పరిష్కరిస్తాం

## పెందుర్తి ఎమ్మెల్యే అన్నంరెడ్డి ఆదీప్ రాజ్



సబ్బవరం : సబ్బవరం మండలంలోని బోధివలస ఎల్లుప్పి మర్రిపాలం బుది రెడ్డి పాలెం అయ్యన్నపాలెం తదితర గ్రామాలలో మంగళవారం రచ్చబండ కార్యక్రమం జరిగింది. ఈ రచ్చబండ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా పెందుర్తి ఎమ్మెల్యే అన్నంరెడ్డి అదీప్ రాజు పాల్గొని ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బొది వలస గ్రామంలో ఏవైనా సమస్యలు ఉంటే చెప్పండి అని గ్రామస్తులను కోరారు ఇక్కడ ముఖ్యంగా రెవెన్యూ సమస్యలు ఎక్కు వగా ఉన్నాయని బస్ సౌకర్యం లేదని గతంలో ఆర్టిసి బస్సు సౌకర్యం ఉండేదని మంచినీటి సౌకర్యం లేదని గ్రామస్తులు తన సమస్యలను విన్నవించుకున్నారు వెంటనే ఎమ్మెల్యే అన్నం రెడ్డి అదీప్ రాజ్ స్పందించి రెవెన్యూ సమస్యలను రెవెన్యూ అధికారులను వెంటనే పరిష్కరించాలని కోరారు ఈ గ్రామానికి బస్సు సౌకర్యం కల్పిస్తామని ప్రజలకు హామీ ఇచ్చారు ఇక్కడ పించిన సమస్యలు ఎక్కువగా ఉన్నాయని అన్నారు అవి కూడా పరిష్కరిస్తానని హామీ ఇచ్చారు. రేషన్ కార్డు లేకపోయినా పింఛను సమస్యలున్న లిఖిత పూర్వకంగా దరఖాస్తు చేసుకోవాలన్నారు ఈ కార్యక్రమంలో ఎంపీడీవో రమేష్ నాయుడు డి టి సంబంధిత అధికారులు జిల్లా వైసీపీ బిసి సెల్ అధ్యక్షులు కోటాన రాము వనం అచ్చంనాయుడు తుంపాల అప్పారావు సబ్బవరపు ముత్యాలనాయుడు సబ్బవరపు నారాయణమూర్తి మోపాడ అప్పారావు కోటాన వెంకటరమణ మండల సముద్రం సాలాపు వెంకటేశ్వరరావు గొర్లి అచ్చెన్నాయుడు కాపుశెట్టు శేషు కర్రి బాబు దనమిరెడ్డి శ్రీనివాసరావు కొన సంజీవరావు బి మహాలక్ష్మి నాయుడు మరియు వైసిపి పార్టీ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# పోర్టులో భద్రతను పెంచాలి

విశాఖపట్నం : పోర్టులో భద్రత ప్రమాణాలు పాటించాలి. నిన్న హెచ్‌పిసిఎల్ ఆయిల్ వెసల్‌కు ప్రైవేట్ టగ్ ద్వారా పైపులు అమర్చడానికి ప్రయత్నం చేశారు. హార్బర్‌లో ప్రైవేట్ టగ్ ఉపయోగించటం వల్ల వాళ్ళకి ఎటువంటి సేఫ్టీ లేకుండా పైపులు అమర్చడానికి ఉపయోగించారు. దీని వలన ప్రమాదం జరిగి ఒకరు చనిపోయారు, నలుగురికి సీరియస్‌గా వుంది. 8మంది క్షతగాత్రులయ్యారు. దీనికి ప్రధానంగా సేఫ్టీ లేకపోవడంతో ఇంత దారుణం జరిగింది. ప్రమాదం జరిగిన తరువాత అధికారులు అప్రమత్తమవ్వడం నిత్యం జరుగుతుంది. ప్రమాదం జరిగినప్పుడు మాత్రమే చర్యలు తీసుకోవడం కాకుండా పోర్టులో ప్రైవేట్ టగ్స్ మరియు లాంచీలు వాడినప్పుడు వారికి పూర్తి స్థాయి శిక్షణ, సేఫ్టీ కల్పించాలి. ప్రభుత్వ బోట్లుకి, ప్రైవేట్ బోట్లకి ఈ సంఘటనే ప్రధాన ఉదాహరణ. భద్రతా విషయంలో ప్రభుత్వ ట్రగ్స్ చాలా జాగ్రత్తలు తీసుకుంటాయి.

ఇది ప్రైవేట్ టగ్ అవటం వలన ఈ ప్రమాదం జరిగింది. అలాగే మృతిచెందిన కార్మికునికి, క్షతగాత్రు లైన కార్మికులను, కార్మిక కుటుంబాలను ఆదుకోవాలని అధ్యక్షులు ఆర్‌కెఎస్‌వి.కుమార్, కార్యదర్శి బి.జగన్ తదితరులు కోరారు.

# స్థానిక ఎన్నికల్లో సత్తా చాటాలి : నర్సీపట్నం ఎమ్మెల్యే గణేష్


మాట్లాడుతున్న ఎమ్మెల్యే గణేష్

నర్సీపట్నం : స్థానిక ఎన్నికల్లో సత్తా చాటాలని నర్సీపట్నం ఎమ్మెల్యే పెట్ల ఉమాశంకరగణేష్ అన్నారు. మంగళవారం ఆయన క్యాంపు కార్యాలయంలో నియోజకవర్గ వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ కార్యకర్తల విస్తృత సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కార్యకర్తలు వచ్చే స్థానిక ఎన్నికల్లో విజయమే లక్ష్యంగా పని చేయాలన్నారు. అసెంబ్లీ ఎన్నికల్లో ఘన విజయం సాధించిన విధంగానే వచ్చే స్థానిక ఎన్నికల్లో మొత్తం పంచాయతీలు, మండల పరిషత్‌లు కైవసం చేసుకోవాల్సి ఉందన్నారు. ప్రభుత్వం అమలు చేస్తున్న నవరత్న పథకాలు గ్రామాల్లో అర్హులైన పేదలందరికి అందేలా కార్యకర్తలు కృషి చేయాలన్నారు. వాలంటీర్లు గ్రామాల్లో చేపట్టనున్న సర్వే సమయంలో పార్టీ కార్యకర్తలు కూడా క్రియాశీలకంగా ఉండాలని, అర్హత కలిగిన ప్రతీ కుటుంబానికి నవరత్న పథకాలు అందేలా కృషి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో వైసిపి నాయకులు అంకంరెడ్డి జమీలు, పెట్ల భద్రాచలం, రాయపురెడ్డి నాగేశ్వరరావు, సుర్ల సత్యనారాయణ, శెట్టి మోహన్, కోనేటి రామకృష్ణ, గొర్లె హరిబాబు, సహకార సంఘాలకు నామినేట్ చేయబడిన చైర్ పర్శన్లు పాల్గొన్నారు.

## అవయవదాన దినోత్సవం సందర్భంగా

# జిల్లా యువజన సేవా సంస్థ సహకారంతో సదస్సు

విశాఖపట్నం : కేంద్ర ప్రభుత్వం ఆదేశాలు జారీచేసిన సందర్భంగా అన్ని కళాశాలలో స్వచ్ఛ పరికర్ అనే నినాదంతో నిర్వహించబడుతున్న కార్యక్రమంలో భాగంగా స్థానిక డా లంకపల్లి బుల్లయ్య కళాశాలలో యూజీ కోర్సులు చదువుతున్న ఎన్ఎస్ఎస్ వాలంటీర్లకు ఎన్‌సిసి విద్యార్థులకు, ప్రాజెక్టు అధికారి షేక్ గౌస్‌బాబు, ఎన్‌సిసి అధికారి కెప్టెన్ బ్రహ్మానందరెడ్డి, ఫ్లైయింగ్ ఆఫీసర్ డాక్టర్ లక్ష్మణ రెడ్డిల సంయుక్త ఆధ్వర్యంలో అవయవదాన దినోత్సవం సందర్భంగా జిల్లా యువజన సేవా సంస్థ సహకారం తో సదస్సు నిర్వహించారు. ఈ సదస్సులో జిల్లా సహాయక వైద్యాధికారి డా.రవిచంద్రపాడిముఖ్య వక్తగా మాట్లాడుతూ జాతీయ అవయవమార్పిడి చట్టం 1994 జారీచేసిన సందర్భంగా అవయవ మార్పిడి విధానం మన భారత దేశం లో తద్వారా రాష్ట్రాలలో ప్రభుత్వం గుర్తించిన వైద్యాలయాలలో మాత్రమే నిర్వహించాలని, మరణించిన వ్యక్తి యొక్క రక్త సంభందీకుల ఆమోదం పొందిన తర్వాత గుండె, ఊపిరితిత్తులు, మూత్రపిండాలు, పిత్తాశయం,కాలేయం, నేత్రాలలో కార్నియా, పేగులు మొదలైన అవయవమార్పిడి ద్వారా 8మందికి ప్రాణదానం చేయవచ్చును అని, ఈ అవయవ దానం సాధారణమరణం పొందినవారు, ప్రమాదంలో మరణించిన వారు ఏ వయస్సు వారైనను చేయవచ్చును అని ఉటంకించారు. ముఖ్య అతిథిగా హాజరైన కళాశాల ప్రిన్సిపాల్ డా.జి.ఎస్.కె చక్రవర్తి మాట్లాడుతూ రక్తదానం, నేత్రదానం,అవయవ దానం అన్ని దానాలు లోకి ఉత్తమమైనదని, ముఖ్యంగా ఎన్ఎస్ఎస్ మరియు ఎన్‌సిసి విద్యార్థులు అవయవదానం పై అవగాహన కల్పించాలని కోరారు.

జీవన్దాన్ ఫౌండేషన్, విశాఖపట్నం శాఖ వ్యవస్థాపకురాలు ఇందిర అవయవదానం పై లఘు చిత్రం ప్రదర్శిస్తూ దాని ప్రత్యేకత వివరించారు. ఏ.ఎస్ రాజా రక్తనిధి పౌరసంబంధాల అధికారి సత్యనారాయణ రక్తదాన ఆవశ్యకత గురించి వివరించారు.అదే సంస్థ కు చెందిన శ్రీనివాస్, ఏ.ఎస్ రాజా రక్తనిధి కేంద్రం నిర్వహణ గురించి తెలిపారు. విశాఖ జిల్లా యువజన సర్వీసుల అధికారి కె.వి.యస్.ఎన్ మూర్తి అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో కళాశాల ఎన్‌సిసిఎన్ఎస్ఎస్ వాలంటీర్లు అధ్యాపకులు, యూజి కోర్సు అసిస్టెంట్ డీన్ హెచ్.రంగనాయకులు, మీడియా కోఆర్డినేటర్ పిళ్ళా రమణమూర్తి పాల్గొన్నారు.

# అంభేరుపురంలో ఈ నెల 18న

# గ్రామ సచివాలయం సెక్రటరీ పోస్టుకు నమూనా పరీక్ష

చోడవరం : రాష్ట్ర ప్రభుత్వం త్వరలోనే చేపట్టనున్న గ్రామ సచివాలయం సెక్రటరీ పోస్టులకు సంబంధించిన ఈ నెల 18న నమూనా పరీక్షను మండలంలోని అంభేరుపురం గ్రామంలో విద్యా పబ్లిక్ స్కూల్‌లో కరస్పాండెంట్ ఇందుకూరి బంగారు వెంకటరమణ రాజు ఒక క్రటనలో తెలిపారు.గ్రామీణ ప్రాంత అభ్యర్థులను సన్నద్ధత చేసేందుకు నమూనా పరీక్ష నిర్వహిస్తున్నామని, ఆశక్తిగల అభ్యర్థులు 20 రూపాయల రుసుము(పరీక్ష నిర్వహణకు)చెల్లించి ఆదివారం మధ్యాహ్నం 2 నుంచి 5 గంటల వరకు జరిగే పరీక్షలో పాల్గొనాలని, మరిన్ని వివరాలకు 95530 91819 మొబైల్ నెంబరుకు సంప్రదించాలని కోరారు.

# వివాదస్పద ప్రభుత్వ స్థలాన్ని పరిశీలించిన తహశీల్ధార్



మధురవాడ : జివిఎంసి నాలుగో వార్డు పరిధి శివశంకర్ సహ్యాద్రి నగర్ కాలనీలో ఉన్న మధురవాడ సర్వే నంబర్ 6/8 ప్రభుత్వ భూమిని విశాఖ రూరల్ తహసీల్దార్ నర్సింహమూర్తి, మండల ల్యాండ్ గ్రాబింగ్ ఆర్ ఐ సత్యన్నారాయణ, పీఎం పాలెం లా అండ్ ఆర్డర్ సిఐ ఆర్ వి ఆర్ కె చౌదరి, ఎస్సై శ్రీనివాస్ రావు, జోన్ 1 ఎస్ ఎస్ ఓ నగేష్ నాలుగో వార్డు వైకాపా అధ్యక్షుడు బొట్టా అప్పలరాజు, ప్రభుత్వ స్థలాన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా రూరల్ తాసిల్దార్ నరసింహ మూర్తి మాట్లాడుతూ సర్వే నెంబర్ 6/8 ప్రభుత్వ భూమి లో ఎటువంటి కోర్టు కేసులు లేవని తెలిపారు. ఈ భూమి ఆక్రమణకు పాల్పడితే చట్టపరమైన చర్యలు చేపడతామని తెలిపారు. ఇదే స్థలంలో కోర్టులో ఉండని జివిఎంసి వారిని పనులు చేయకుండా అడ్డుపడుతున్న వారిపై చర్యలు తీసుకుంటామని తెలిపారు. పాకల తొలిగించారని రెవిన్యూ పై కోర్టుకు వెళ్లిన 11 మందిపై కేసులు పెడతామని తెలిపారు.

ఇకపై ప్రభుత్వ భూములు కబ్జాలకు పాల్పడిన వారిపై కఠినమైన చర్యలు తీసు కుంటామని హెచ్చరించారు. పియంపాలెం సీఐ ఆర్‌వికే చౌదరి మాట్లాడుతూ కాలనీలో సమ స్యలు సృష్టించే వారిపై కఠినమైన చర్యలు తీసు కుంటామని తెలి పారు. కాలనీలో కొంతమంది వ్యక్తులు మహిళను అగౌరపరుస్తూ, అసభ్యకరంగా ప్రవర్తించిన విషయం తమ దృష్టికి వచ్చిందని సదరువిషయంపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని తెలిపారు.

# రక్తదానం చేయండి



పెద్దాపురం : తగిన సమయానికి రక్తం లేక ప్రాణాలు కోల్పోయిన వారు ఎందరో ఉన్నారని, అటువంటి వారికి రక్తదానం చేసి ప్రాణాలు కాపాడాలని సామర్లకోట ఎంపీడీవో స్వప్న అన్నారు. స్థానిక పాత ఆంధ్రాబ్యాంకు భవనంలో, సాయి సేవా సమితి ఆధ్వర్యంలో చేపట్టిన రక్తదాన శిబిరాన్ని ఆమె ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ యువత రక్తదానం అవగాహన కలిగి వుండి, ప్రమాదంలో ఉన్నా వారి ప్రాణాలు కాపాడాలని అన్నారు. ఆరోగ్యం గల ప్రతీవారు మరొకరికి రక్తదానం చేసి, వారిని ఆరోగ్యవంతులుగా చేసి కాపాడాలని కోరారు. ఈ కార్యక్రమంలో 130మంది రక్తదానం చేశారు. కాకినాడ రోటరీక్లబ్‌లో సంస్థ ఈ కార్యక్రమం నిర్వహించింది. ఈ కార్యక్రమంలో గొల్లపూడి సునీల్, అత్తెం రమేష్, సోమరాజు, వాసు, నాగేంద్ర, కృష్ణ, సమితి సభ్యులు పాల్గొన్నారు.

## పేరుకుపోయిన ఒండ్రు మట్టిని,

## చెత్తాచెదారాన్ని తొలగిస్తున్న సిబ్బంది



యానాం : కేంద్రపాలిత ప్రాంతమైనయానాం లో వరద పరివాహక ప్రాంతాల్లో సంభవించిన వరదల కారణంగా పేరుకు పోయిన ఒండ్రు మట్టి, బురద, చేత్తా చెదారాలను యానాం అగ్నిమాపక సిబ్బంది, మున్సిపల్ సిబ్బంది, ప్రజా పనుల శాఖ సిబ్బంది లు శుభ్రం చేస్తున్నారు స్థానిక పర్యాటక ప్రాంతమైన పెర్రి రోడ్డు వరద ప్రవాహం ముంచెత్తడంతో చెత్తాచెదారంతో పూర్తిగా అపరిశుభ్రంగా ఏర్పడింది వరద ఉధృతి తగ్గడంతో ఈ ప్రాంతాన్ని సిబ్బంది శుభ్రం చేశారు.


సోమవారం జరిగిన హెచ్‌పిసీఎల్-వీపీటీ టగ్ అగ్నిప్రమాదంలో గాయపడిన వారిని మై క్కుర్ హాస్పిటల్లో చికిత్స పొందుతున్న బాధితులుని మంగళవారం పరామర్శించిన రాష్ట్ర పర్యాటక శాఖ మంత్రి వర్యులు ముత్తంశెట్టిశ్రీనివాసరావు, విశాఖ ఎంపీ ఎం.వి.వి సత్యనారాయణ, వీయంఆర్‌డీఏ చైర్మన్ ద్రోణంరాజు శ్రీనివాసరావు

# 200 కేజీల గంజాయి పట్టివేత



నర్సీపట్నం : 200 కేజీల గంజాయిని నర్సీపట్నం టౌన్ పోలీసులు మంగళవారం పట్టుకున్నారు. నర్సీపట్నం ఐస్పార్క్ ఎస్సై రమేష్ ఆధ్వర్యంలో నర్సీపట్నం ఏఎస్పీ కార్యాలయం దగ్గర గుర్రాలరోడ్డులో వాహనాలు తనిఖీ చేస్తుండగా చింతపల్లి నుంచి నర్సీపట్నం వస్తున్న ఏపి1ఆర్ 1111 కార్ డ్రైవర్ పోలీసులను చూసి కారును పక్కగా వదిలి పారిపోయాడు. దీంతో ఆ కారును తనిఖీ చేయగా 200 కేజీల గంజాయి పట్టుబడింది. గంజాయితో పాటు కారును స్వాదీనం చేసుకున్నారు. పరారైన డ్రైవర్ కోసం గాలిస్తున్నామని పోలీసులు తెలిపారు.

# ఉచిత బియ్యం పంపిణీకి ఏర్పాట్లు

యానాం : కేంద్రపాలిత ప్రాంతమైన యానం నియోజకవర్గంలో కో-ఆపరేటివ్ స్టోర్స్ ద్వారా రేషన్ కార్డుదారులకు అందించే 20 కేజీల ఉచిత బియ్యాన్ని బుధవారం పంపిణీ చేసే విదంగా పుదుచ్చేరి ఆరోగ్య శాఖ మంత్రి మల్లాడి కృష్ణా రావు అధికారులను అదేశించారు.

యానాంలోని రేషన్ షాపుల ద్వారా ప్రతి నెల ఎరుపు రంగు రేషన్ కార్డు కు 20 కేజీల బియ్యం, పసుపు రంగు కార్డుకు పది కేజీల బియ్యం అందించవలసి ఉన్నప్పటికీ గత కొన్ని నెలలుగా ఈ బియ్యాన్ని అందించేందుకు పుదుచ్చేరి లెఫ్టినెంట్ గవర్నర్ కిరణ్ బేడీ నుండి అనుమతులు లభించకపోవడంతో పంపిణీ నిలిచిపోయింది.

ఎట్టకేలకు పుదుచ్చేరి ఆరోగ్య శాఖ మంత్రి మల్లాడి కృష్ణారావు కృషితో మార్చినెలకు సంబంధించిన బియ్యాన్ని నేడు అందించేందుకు గాను అధికారులు ఏర్పాట్లు చేస్తున్నారు

## మహాలక్ష్మి దేవీ అమ్మవారుగా
# రత్నగిరి వనదుర్గమ్మ



అన్నవరం: తూ.గో.జిల్లా ప్రముఖ పుణ్యక్షేత్రము అన్నవరం రత్నగిరి కొండపై వనదేవతగా పూజలు అందుకొంటున్న వనదుర్గమ్మ వారి శ్రావణమాసోత్సవాలు సందర్భంగా నాల్గవ రోజు మంగళవారం అమ్మవారు మహాలక్ష్మి దేవీ అలంకరణలో భక్తులకు దర్శనము ఇచ్చారు.అయితే వనదుర్గమ్మ అమ్మవారి ఆలయంలో ఉదయం జపములు, పారాయణలు తదితర వైదిక కార్యక్రమాలు చేపట్టారు.వైదిక కార్యక్రమాలు ఆలయ అర్చకులు కంచిభట్ల.చిన్నవరదయ్య ఆద్వర్యంలో జరిగాయి.అమ్మవార్ని అధిక సంఖ్యలో భక్తులు,గ్రామస్థులు దర్శించుకున్నారు.

## మానవత్వంచాటుకున్న వైసిపియూత్ ప్రెసిడెంట్ పెదిశెట్టిశేఖర్ అవ్రా కంపెనీ అర్దికసహయంతో విద్యార్దులుకు బ్యాగులుపంపిణీ



పరవాడ: పరవాడమండలము భరణికం గ్రామంలో గల ప్రాదమికపాఠశాల విద్యార్దులుకు వైసిపియూత్ ప్రెసిడెంట్ పెదిశెట్టి శేఖర్ అర్దికసహయంతో స్కూల్ పిల్లలుకు గుర్తింపు కార్డులు,టైలు, బెల్టులును సమకూర్చారు. ఈస్కూల్ విద్యార్దులుకు అవ్రా లేబరేటిరీస్ ప్రవేట్ లిమిటిడ్ అదినేత డాక్టర్ ఎ.వి.రామారావు అర్దికసహయంతో స్కూల్ బ్యాగ్ లును సమకూర్చారు. వీటీని మంగళవారము వైసిపియూత్ ప్రెసిడెంట్ పెదిశెట్టిశేఖర్ ,అవ్రాకంపెనీ అదినేత డాక్టర్ ఎ.వి.రామారావు చేతులుమీదగా పంపిణీ చేసారు.ఈసందర్భంగా కంపెనీ ప్రతినిదులు మాట్లడుతూ ప్రభుత్వ పాఠశాలలో చదివే పిల్లలుకు అవసరమైన మోళికసదుపాయాలు కల్పనకు తమయాజ మాన్యం ఎల్లప్పుడూ సహయసహకారాలు అందజేస్తుందనీ తెలిపారు.శేఖర్ మాట్లడుతూ చదువుకునే విద్యార్దులుకు ఎటువంటి చేయూతను అందించడానికైనా నీనుఎప్పుడూ ముందే ఉంటానుఅనిఅన్నారు. ఈకార్యక్రమం లో పాఠశాల ప్రదానోపాద్యాయులు నాగరత్నం, ఇందలశ్రీనువాసురావు తథితర్లు పోల్గోన్నారు.

# నింగికెగసిన మహా భాగవతోత్తముడు



సింహాచలం: ఉత్తరాంధ్ర ఆరాధ్య దైవం శ్రీవరాహ లక్ష్మీనరసింహ స్వామివారి దేవస్థానం విశ్రాంత ప్రధాన అర్చకులు సోమవారం రాత్రి గం.11.45నిలకు మోర్తా సీతారామాచార్యులు మహా భాగవత ఉత్తముడు సింహాద్రి అప్పన్న దేవస్థానం విశ్రాంత ప్రధాన పురోహితులవారు ప్రతిష్టులు మోర్తా సీతా రామాచార్యులు ఇకలేరు. ఈయన అక్టోబర్ , 1968లో శ్రీవరాహలక్ష్మీ నరసింహ స్వామివారి సేవలో చేరారు. 31 డిశంబర్ , 2014లో పదవీవిరమణ జరిగింది. అప్పన్న కైంకర్యంలో బ్రతుకు పండించుకున్న గొప్ప అర్చక స్వామి. విషయాన్ని తెలుసుకున్న పలువురు ప్రముఖులు అయన అకాల మరణ వార్త విని ప్రఘాడ సానుభూతిని తెలిపారు. రాజకీయనాయకులు ఆయనకు సానుభూతి తెలిపినట్లు అయన సోదరుడు మోర్త వెంకట కృష్ణమా చార్యులకు తెలిపారు. సింహాచలం దేవస్థానం ఉద్యోగులు ఆయన పార్థివదేహాన్ని సందర్శించి కన్నీరు మున్నీరయ్యారు.

కష్టాల కడలి లోతులు కూడా తెలిసిన వేదాంతి, వారు పరమపది ంచినా, మరో వందేళ్లు ఈ లోకంలో కీర్తిమూర్తి గా ఉంటారని స్థానికులు, పెద్దలు, ఆయన శిష్యులు అన్నారు. కాగా ఆయన పార్థివ దేహాన్ని దేవస్థానం అధికారులు సిబ్బంది గ్రామప్రజలు దర్శించుకొని నివాళలర్పించారు.


# నూతన పర్యాటక పాలసీ త్వరలోనే ఏర్పాటు

మొదటి పేజీ తరువాయి

23 కోట్ల రూపాయలు విమానయాన సంస్థకు చెల్లించక విమానాలు ఆగిపోయాయని, రాజ్యసభ సభ్యులు విజయసాయి రెడ్డి పౌర విమానయాన శాఖ మంత్రి దృష్టికి తీసుకువెల్లినట్లు తెలిపారు. గత ప్రభుత్వం విశాఖపట్నంలో నిర్వహించిన బెలూన్ ఫెస్టివల్, విశాఖ ఉత్సవ్, భీమిలి బీచ్ ఫెస్టివల్స్ కు 8 కోట్ల రూపాయలు బకాయిలు ఉన్నాయన్నారు. ముఖ్యమంత్రి చెప్పిందే చేస్తారని, చేసిందే చెప్తారని ఆయన అన్నారు. రాష్ట్రంలో బుద్దిస్ట్ మాన్యుమెంట్స్, ఎకోటూరిజం, మౌళిక వసతులు, నక్షత్రాల హోటళ్లు, రాష్ట్రంలో 10 వేల రూంలు అందుబాటులో ఉన్నాయన్నారు. విమానాశ్రయాలు, అంతర్జాతీయ విమానాశ్రయాలు, పోర్టులు ఉన్నాయని, 25 కోట్ల రూపాయలతో వాటర్ స్పోర్ట్స్ ఏర్పాటుకు పెట్టుబడి దారులు ఎవరైనా ముందుకు వస్తే ప్రభుత్వం నుండి సహాయ సహకారాలు ఉంటాయన్నారు. మన ప్రాంతాన్ని అభివృద్ధి చేసేందుకు ముందుకు రావాలని ఆయన పిలుపునిచ్చారు. విశాఖపట్నంలో మౌళిక వసతులు ఉన్నాయని, అభివృద్ధికి ముందుకు రావాలని చెప్పారు. సంస్కృతి, సంప్రదాయాలకు ఆటంకం లేకుండా పర్యాటకులను ఆకట్టుకోవాలన్నారు. శ్రీకాకుళంలో శ్రీకూర్మాం, అరసవల్లి, శ్రీముఖలింగం దేవాలయాలు ఉన్నాయని, రాబోయే రోజుల్లో ఉత్తరాంధ్ర పర్యాటకంగా అభివృద్ధి చెందుతుందని, అందుకు అందరూ సహకారం అందించాలని తెలిపారు. పరిశ్రమలు స్థాపనకు పెట్టుబడిదారులు ముందుకు రావాలని రాష్ట్ర మున్సిపల్ పరిపాలన శాఖ మరియు పట్టణాభివృద్ధి శాఖామాత్యులు బొత్స సత్యనారాయణ పేర్కొన్నారు. శ్రమలు స్థాపిస్తే ఆ ప్రాంతం అభివృద్ధి మరియు స్థానికులకు ఉపాధి అవకాశాలు మెండుగా ఉంటాయన్నారు. స్వర్గీయ డా. వై.ఎస్. రాజశేఖర రెడ్డి ముఖ్యమంత్రిగా ఉన్న కాలంలో సమ్మిట్ నిర్వహించినట్లు చెప్పారు. మల్లీ జగన్ మోహన్ రెడ్డి ముఖ్యమంత్రి ఉన్న కాలంలో రాష్ట్రంలో పారిశ్రామిక సమ్మిట్ ఏర్పాటు చేసినట్లు చెప్పారు. ప్రభుత్వం నుండి సింగిల్ విండ్ అనుమతులు ఉంటుందన్నారు. పరిశ్రమలు పెట్టేందుకు పెట్టుబడిదారులు ముందుకు వస్తే ప్రభుత్వం నుండి సహాయ సహకారాలు ఉంటాయని చెప్పారు. రాష్ట్ర విభజన తరువాత ఉత్తరాంధ్రను అభివృద్ధి పరచేందుకు ప్రభుత్వం కట్టుబడి ఉందని తెలిపారు. ప్రభుత్వ పాలసి విధాన పరంగా ఉంటుందని చెప్పారు. విశాఖపట్నంలో ఐటి ప్రారంభించింది స్వర్గీయ డా. వై.ఎస్. రాజశేఖర రెడ్డి ముఖ్యమంత్రిగా ఉన్న కాలంలోనే ప్రారంభించినట్లు పేర్కొన్నారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ లో బ్రాండెక్స్ తీసుకువచ్చింది డా. వై.ఎస్.రాజశేఖర రెడ్డి ముఖ్యమంత్రిగా ఉన్న కాలంలోనేనని చెప్పారు. అందుకు తాను నాలుగైదు సార్లు కొలంబో వెల్లినట్లు తెలిపారు. అంతర్జాతీయ విమానాశ్రయాలు, మెట్రో రైల్ త్వరలోనే వస్తున్నట్లు ఆయన వివరించారు. అందుకు పెట్టుబడిదారులు ముందుకు రావాలన్నారు. విశాఖపట్నం అభివృద్ధిలో అందరూ భాగస్వాములు కావాలన్నారు. అందుకు ప్రభుత్వం అండగా ఉంటుందన్నారు.

రాష్ట్ర రహదారులు మరియు భవనాలు శాఖ మంత్రి ధర్మాన కృష్ణమదాసు మాట్లాడుతూ ఉత్తరాంధ్రను పర్యాటక రంగంలో అభివృద్ధి చేసేందుకు ప్రభుత్వం కట్టుబడి ఉందన్నారు. పెట్టుబడిదారులును ప్రోత్సహించేందుకు ప్రభుత్వం సిద్ధంగా ఉందని, మన ప్రాంతంలో పురాతనమైన దేవాలయాలకు ఆదరణ కరువైందని చెప్పారు. శ్రీకూర్మాం, అరసవల్లి, శ్రీముఖలింగం, తదితరమైనవి పురాతనమైనవి, అత్యంత ప్రాధాన్యత కలిగినవని తెలిపారు. పర్యాటక రంగాన్ని అభివృద్ధి చేసేందుకు కేంద్ర ప్రభుత్వం సహకారం రాష్ట్ర ప్రభుత్వం తీసుకుంటుందని పేర్కొన్నారు. మదుపరులు ముందుకు వస్తే ప్రభుత్వం అండగా ఉంటుందన్నారు. ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని రాష్ట్రాన్ని, మన ప్రాంతాన్ని అభివృద్ధి చేసి నిరుద్యోగులకు ఉపాధి కల్పించాలని తెలిపారు.

బి. మాధవి మాట్లాడుతూ అరకు అభివృద్ధికి పెట్టుబడిదారులు ముందుకు రావాలని, అభివృద్ధి చేసి అంతర్జాతీయ స్థాయిలో నిలపాలని చెప్పారు. పర్యాటక శాఖ మంత్రి మాట్లాడుతూ రోడ్ కం రైల్ ప్యాకేజి, అద్దాలు బోగి తీసుకురావడానికి రైల్వే మంత్రితో మాట్లాడాలని చెప్పారు. అనకాపల్లి పార్లమెంటు సభ్యులు సత్యవతి మాట్లాడుతూ పర్యాటక రంగంలో ఒక మోడల్ స్టేట్ గా తీసుకువెల్లాలని చెప్పారు. జిల్లా కలెక్టర్ వి. వినయ్ చంద్ మాట్లాడుతూ పర్యాటక రంగాన్ని అభివృద్ధిచేసేందకు జిల్లాలో ఏజన్సీ ప్రాంతం ఎక్కువగా ఉందన్నారు. పర్యాటకాభివృద్ధికి జిల్లా నుండి సహాయ సహకారాలు అందించేందకు సిద్దంగా ఉన్నట్లు చెప్పారు. జివియంసి, విఎంఆర్డిఎ నుండి సమస్యలు ఉంటే వాటిని పరిష్కరించనున్నట్లు తెలిపారు. సమస్యలు ఉంటే వాటిని డిటిపిసి సమావేశం ఏర్పాటు చేసి పరిష్కరించనున్ననట్లు పేర్కొన్నారు. జివియంసి కమీషనర్ జి. సృజన మాట్లాడుతూ పవర్ జివియంసి పరిధిలో కాదని, జివియంసి నుండి రోడ్లు శుభ్రత, గ్రీనరీ, తదితర వాటిపై చర్యలు తీసుకుంటామని చెప్పారు. సిపి మీన మాట్లాడుతూ హోటల్స్ కు ప్రభుత్వం జారీ చేసిన జిఒ అమలుకు కృషి చేయనున్నట్లు చెప్పారు. బీచ్ లో పోలీసులు ఏర్పాటు చేసేందుకు చర్యలు తీసుకోనున్నట్లు తెలిపారు. పలు సమస్యలపై ఆయన మాట్లాడారు. రైల్వే డిఆర్ఎం శ్రీవాత్సవ్ మాట్లాడుతూ రైల్వే సమస్యలు పరిష్కరించనున్నట్లు చెప్పారు. అద్దాలు బోగి తీసుకురావడాని సిద్ధంగా ఉన్నట్లు చెప్పారు. విశాఖపట్నం నుండి ఆంధ్రప్రదేశ్ రాజధాని అమరావతికి ఒక ట్రైన్ వేయాలని పర్యాటక శాఖ మంత్రి చెప్పారు. ఎంఎల్సి పివిఎన్ మాధవ్, అరకు ఎంఎల్ఎ ఫల్గుణ, పాడేరు ఎంఎల్ఎ భాగ్యలక్ష్మి, గాజువాక ఎంఎల్ఎ టి. నాగిరెడ్డి, తదితరులు మాట్లాడారు.




ప్రముఖ వ్యాపారవేత్త, పెట్టుబడిదారు ప్రభు కిషోర్ మాట్లాడుతూ హోటల్ అనుమతులు ప్రతీ యేడాది రెన్యువల్ చేస్తున్నట్లు చెప్పారు. మూడు సంవత్సరాలకు ఒక సారి రెన్యువల్ చేస్తే బాగుంటుందని చెప్పారు. ఏజన్సీలో 200 కోట్లు పెట్టు బడులు పెట్టేందుకు సిద్దంగా ఉన్నట్లు చెప్పారు. మూడు జిల్లాల్లోని 5 వేల మందికి ఉపాధి అవకాశాలు కల్పించినట్లు పేర్కొన్నారు. విశాఖపట్నంలో వాటర్ స్పోర్ట్సుకు ఏర్పాటు చేయాలన్నారు. విద్యుత్ టారిఫ్ తగ్గించాలన్నారు.

దసపల్లా హోటల్స్ ఎండి రాఘవేంద్రరావు మాట్లాడుతూ పర్యాటక ప్రాంతాల్లో రోడ్లు, ఏర్పాటు చేయాలని, బీచ్ లో పోలీసులు ఏర్పాటు చేయాలన్నారు. సన్ రాయ్ రిసార్ట్స్ ఎండి రాజకమల్ రాజ్ మాట్లాడుతూ విశాఖపట్నం నేవీ, స్టీల్ ప్లాంట్, తదితర వారి నుండి విశాఖపట్నం దేశంలో బాగా గుర్తింపు పొందినట్లు చెప్పారు. ఎక్కువగా పశ్చిమ బెంగ, ఒడిష్సా, చత్తీష్ ఘడ్ రాష్ట్రాల నుండి పర్యాటకులు ఎక్కువగా వస్తున్నట్లు పేర్కొన్నారు.

సాయిరాం హోటల్స్ ఎం సత్యనారాయణ మాట్లాడుతూ హోటల్స్ రాత్రి 10.30 గంటలకే పోలీసులు మూయిస్తున్నారని, రాత్రి 12 గంటల వరకు జిఒ ఉందని దానిని అమలు చేయాలని చెప్పారు.

ఈ ప్రాంతంలో యువత ఉపాధి అవకాశాలు పొందేందుకు శిక్షణ కేంద్రం ఏర్పాటు చేస్తే శిక్షణ అనంతరం వారికి ఉపాధి కల్పించనున్నట్లు పేర్కొన్నారు. సాయిప్రియ రిసార్ట్, తదితర పెట్టుబడి దారులు మాట్లాడారు.

ఈ సమావేశంలో శాసన మండలి సభ్యులు వర్మ, సింహాచలం ఇఓ ఎం. వెంకటేశ్వరరావు, పర్యాటక శాఖ ఇడి సత్యనారాయణ, పర్యాటక శాఖ అధికారి పూర్ణిమ దేవి, పెట్టుబడి దారులు, ఇంటాక్ సభ్యులు, హోటల్ అసోసియేషన్ సభ్యులు, హోటల్ ల యజమానులు, తదితరులు పాల్గొన్నారు.

## విశ్వ ఆయుర్వేద పరిషత్‌రాష్ట్ర ఉపాధ్యక్షునిగా డా.శ్రీరామచంద్రమూర్తి ఎన్నికపట్ల హర్షం



అన్నవరం: తూ.గో.జిల్లా విశ్వ ఆయుర్వేద పరిషత్ రాష్ట్ర ఉపాధ్యక్షునిగా విశాఖపట్నం జిల్లా వడ్డాదివడ గ్రామానికి చెందిన డా.సుంకరణం శ్రీరామచంద్రమూర్తి ఎన్నికపట్ల బేసిక్ హెల్త్ కేర్ మెడికల్ ప్రాక్టీషనర్స్ అసోసియేషన్ ఆఫ్ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర అధ్యక్ష,కార్యదర్శి లు కరెళ్ళ.గణపతిరావు,పదిలం.బెన్నబాబు హర్షం వ్యక్తం చేసారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఆయుర్వేద వైద్యంలో మంచి ప్రావీణ్యం కలిగిన డా.శ్రీరామచంద్రమూర్తి బేసిక్ హెల్త్ కేర్ మెడికల్ ప్రాక్టీషనర్స్ అసోసియేషన్ కి రాష్ట్ర గౌ.అధ్యక్షుడుగా ఉండడం మాకు ఎంతో గర్వకారణం అని తెలియజేస్తూ ఆయన మరెన్నో ఉన్నత పదవులు స్వీకరించాలని,ఆయన ఎల్లప్పుడూ సంపూర్ణ ఆరోగ్యాలతో ఉంటూ మాలాంటి గ్రామీణ వైద్యులకు మంచి సలహాలు ఇస్తారని ఈ సందర్భంగా కోరారు.

# వాలంటీర్లకు నియమాక పత్రాలు పంపిణి



భీమునిపట్నం: స్థానిక తోటవీధి కల్యాణ మండపం లో గ్రామ వాలంటీర్ శిక్షణ తరగతులు అనంతరం వారికి నియామక పత్రాలు జోనల్ కమిషనర్ సి హెచ్ గోవిందరావు ,జిల్లా అధికార ప్రతినిధి యస్.కరుణాకర్ రెడ్డి,పట్టణ ప్రధాన కార్యదర్శి అల్లిపిల్లి నర్సింగరావు, బిసి సెల్ అధ్యక్షులు వాసుపల్లి కొండబాబులు అందజేసారు.

కార్యక్రమంలో కోంద్రు రామసురప్పడు,పిన్నింటి ఎర్రయ్యరెడ్డి, గౌరినాయుడు,మైలపల్లి లక్ష్మణరావు, ప్రకాష్, సత్యనారాయణ ప్రగడ చంటి పాల్గొన్నారు. అలాగే తగరపువలస లో 7.వార్డుల కి సంబందించిన గ్రామ వాలెంటరిస్ కి నియామాక పత్రాలు జోనల్ కమిషనర్ గోవిందరావు, పట్టణ నాయకులు ఎస్. కరుణాకర్ రెడ్డి, పట్టణ ప్రధాన కార్యదర్శి జీరు వెంకటరెడ్డి, సీనియర్ నాయకులు చిల్ల భాస్కర్ రెడ్డిలు అందజేసారు.

ఈ కార్యక్రమం లో జి.వి.రమణ, పందిరి విజయ్,చిల్ల శేఖర్ రెడ్డి, చిప్పాడ వెంకటేష్,దుంప సాయిరెడ్డి,ఎస్.నాగి రెడ్డి, గండ్రెడ్డి ఈశ్వర రావు,రొక్కమ్ శ్రీను,భరద్వాజ్ రెడ్డి, తదితర నాయకులు కార్యకర్తలు అధికారులు పాల్గొన్నారు.

## ఏపీ ఎమ్మార్పీఎస్ మౌన నిరసన యాత్ర

కాకినాడ: ఎస్సీ వర్గీకరణపై తక్షణం చట్టం చేయాలని డిమాండ్ చేస్తూ మాదిగ హక్కుల దండోరా ఆధ్వర్యంలో మౌన నిరసన యాత్ర మంగళవారం కాకినాడ నగరంలో జరిగింది.మాదిగ హక్కుల దండోరా జిల్లాఅధ్యక్షులు కొండేపూడి శ్యాంబాబు నాయకత్వంలో వందలాది మంది దండోరా కార్యకర్తలు అంబేద్కర్ కాంస్య విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించి పాదయాత్ర చేసారు.ఈ సందర్భంగా అధ్యక్షులు శ్యాంబాబు మాట్లాడుతూ ఎస్సీ రిజర్వేషన్‌లు ఏబిసిడిగా విభజించే ప్రక్రియకు ఏ రాజకీయ పార్టీ అడ్డు చెప్పడం లేదని అయినప్పటికీ వర్గీకరణ చేయకుండా ప్రభుత్వాలు తాత్సారం చేస్తున్నాయన్నారు.

# హెల్మెట్ ధరించని వారిపై ప్రత్యేక డ్రైవ్



విశాఖ సిటీః హెల్మెట్ ధరించకుండా వాహనాలు నడిపినట్లైతే ప్రమాదాలు జరిగి కొన్ని సందర్భాలలో ప్రాణాపాయం జరిగే అవకాశముంటుందని, అందుకే ముందుజాగ్రత్త చర్యగా వాహన చోదకులు హెల్మెట్ ధరించి వాహనాలు నడపాలని లేకుంటా తగిన చర్యలు గైకొనబడతాయని ఉప రవాణా కమిషనర్ జి.సి. రాజారత్నం తెలియజేశారు. మంగళవారం నగరంలో హెల్మెట్ లేకుండా వాహనాలు నడుపుతున్న వారిపై 159 కేసులు నమోదు చేసి వారిపై 100 రూపాయలు అపరాధ రుసుము విధించడం జరిగింది. ఒక నెల రోజుల పాటు లైసెన్స్ సస్పెండ్ చేయడం జరుగుతుందని తెలిపారు. మోటార్ వెహికల్స్ ఇన్‌స్పెక్టర్ కోటేశ్వరరావు, అనిల్, హరిప్రసాద్, బి. రాజారావు, టి. వేణుగోపాల్ రావు, తదితరులు పాల్గొన్నారు.

## నేడు విద్యాశాఖ మంత్రి రాక జెఎన్‌టియుకెలో పలు ప్రారంభోత్సవాలు

కాకినాడ: సాంకేతిక విశ్వవిద్యాలయం జెఎన్‌టియుకెలో పలు ప్రారంభోత్సవాలు చేసేందుకు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర విద్యాశాఖ మంత్రి సురేష్ విచ్చేస్తున్నారు.

బుధవారం మధ్యాహ్నం 2:30 గంటలకు జెఎన్‌టియుకె ఆవరణంలోని మాజీ ముఖ్యమంత్రి స్వర్గీయ డా.వైఎస్ రాజశేఖర రెడ్డి విగ్రహానికి పూలమాల వేస్తారు.అనంతరం నివేదిత హాస్టల్‌ను ప్రారంభిస్తారు.అనంతరం నాగవల్లి-2 హాస్టల్ ప్రారంభిస్తారు.అనంతరం నాగార్జున హాస్టల్ కూడా ప్రారంభిస్తారు.తదుపరి ఎగ్జామినేషన్ సెంటర్ సెకండ్ ఫ్లోర్‌ను ప్రారంభిస్తారు.రీసెర్చ్ సెంటర్ ప్రారంభించిన తర్వాత స్కిల్ డెవలప్మెంట్ సెంటర్‌ను సందర్శించారు.

# డెంగ్యూ జ్వరంతో మృతి

భీమునిపట్నం: భీమిలి మండలం,కాపులుప్పాడ పంచాయతీ,రెడ్డిలపాలెం గ్రామం కు చెందిన కల్లిపిల్లి కొత్త రాజేష్ డెంగ్యూ జ్వరం తో చనిపోయాడు.కొద్ది రోజులు గా జ్వరంతో బాధపడుతున్నాడు టెస్ట్ లు చేసుకుంటే డెంగ్యూ అని తేలడంతో మూడురోజులగా విశాఖపట్నం ప్రభుత్వ ఆసుపత్రి లో చికిత్స పొందుతూ మంగళవారం మృతి చెందాడు.

## శ్రీమాన్ మోర్తా సీతారామ భట్టాచార్య స్వామి వారి మృతికి సంతాపం

సింహాచలం : దేవస్థానం శ్రీ వరాహ లక్ష్మి నరసింహస్వామి సన్నిధిలో ప్రధాన అర్చకులుగా విశేషమైన ఆధ్యాత్మిక సేవలందించి సింహాద్రినాథునికి తన జీవితాన్ని అంకితం చేసి పదవీ విరమణ చేసిన శ్రీమాన్ మోర్తా సీతారామ భట్టాచార్య స్వామి వారి అకాల మృతికి శ్రీహరి సంకీర్తనా సేవా సంస్థ అన్నమయ్య గీతాంజలి ప్రధాన కార్యదర్శి ప్రముఖ ఆధ్యాత్మికవేత్త ఎం.వి.రాజశేఖర్ పత్రికా ప్రకటన ద్వారా సంతాపాన్ని వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతిని వ్యక్తం చేశారు. శ్రీ వరాహ లక్ష్మి నృసింహ స్వామి వారి సన్నిధిలో ఎన్నో నిత్యకళ్యాణాలు నిర్వహించి 50కి పైగా చందనోత్సవాలను నిర్వహించిన ఘనత ఆయనకే దక్కుతుంది. అంతేకాక వారి సారథ్యంలో ఎన్నో వైష్ణవాలయాల నిర్మాణాలకు కృషి చేసి ప్రతిష్ఠా కార్యక్రమాలను కూడా నిర్వహించారు. సంగీత ప్రియులుగా గొప్ప వాయిద్య కళాకారులుగా మంచి పేరును సంపాదించడమే కాకుండా అటు భక్తజనుల ఇటు కళాకారుల హృదయాలలోను చెరగని ముద్ర వేసుకున్న శ్రీమాన్ మోర్తా సీతారామభట్టాచార్య స్వామివారు ఇక లేరు అనే వార్త వినగానే మా సంస్థ తరపున మా సభ్యులమంతా శోకసంద్రంలో మునిగిపోయాము. శ్రీమాన్ మోర్తా సీతారామ భట్టాచార్య స్వామివారు ఒక వ్యక్తి కాదని, ఆధ్యాత్మిక శక్తి అని వారి ఆధ్యాత్మిక సేవలను శ్లాఘించినాము.



పోలీస్ పెరేడ్ గ్రౌండ్స్ లో స్వాతంత్ర్య దినోత్సవ ఏర్పాట్లను పరిశీలిస్తున్న జాయింట్ కలెక్టర్ ఎల్.శివశంకర్




మహా విశాఖ నగర పాలక సంస్థ కాంట్రాక్టర్స్ అసోసియేషన్ పదవి ప్రమాణ స్వీకారోత్సవ కార్యక్రమంలో విశాఖ పార్లమెంట్ సభ్యులు ఎం వీ వీ సత్యనారాయణ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అసోసియేషన్ కి సంబంధించి తమ పూర్తి సహకారం అందిస్తామన్నారు.ఈ కార్యక్రమంలో గాజువాక శాసన సభ్యులు తిప్పల నాగిరెడ్డి , ద్రోణం రాజు శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# సెయింట్ జోసఫ్ కళాశాలలో ఉచిత రక్తదాన శిబిరం



జ్ఞానాపురం : స్థానిక సెయింట్ జోసఫ్ కళాశాల ఆధ్వర్యంలో డాక్టర్ టి. శేషులత ( క్రీడావిభాగాధిపతి) ఆధ్వర్యంలో రోటరీ బ్లడ్ బ్యాంక్ వారి సహకారంతో ఉచిత రక్తదాన శిబిరాన్ని నిర్వహించడం జరిగింది. కళాశాల విద్యార్థినులు, అధ్యాపక బృందం రక్తదానం చేయడం జరిగింది. శేషులతను, స్పోర్ట్స్ క్లబ్ మెంబర్స్‌ను కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ షైజి అభినందించారు. 30 మంది విద్యార్థినులు ˆక్తదానం చేశారు.

# దేవుడి దయ, ప్రజల ఆశీర్వాదం వల్ల రాష్ట్రానికి జల కళ వచ్చింది

### ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి

అమరావతి : ధ్యాసపెట్టి అన్ని రిజర్వాయర్లు పూర్తిగా నింపేలా చర్యలు తీసుకోవాలని రాయలసీమ, ప్రకాశం, నెల్లూరు జిల్లాల కలెక్టర్లకు ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ఆదేశాలు జారీ చేశారు. చరిత్రలో ఎప్పుడూ లేని విధంగా కృష్ణాజలాలు వస్తున్నాయని.. అయితే ఇన్ని జలాలు ఉన్నా రిజర్వాయర్లను పూర్తిగా ఎందుకు నింపలేకపోతున్నామో అధ్యయనం చేయాలని సూచించారు. ప్రజల సమస్యలను వెంటనే పరిష్కరించడం కోసం రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన స్పందన (ప్రజా పరిష్కార వేదిక) కార్యక్రమంపై జిల్లా కలెక్టర్లు, ఎస్పీలతో సీఎం జగన్ మంగళవారం సమీక్ష నిర్వహించారు.

ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... దేవుడి దయ, ప్రజల ఆశీర్వాదం వల్ల జలాలు వస్తున్నాయి. అన్ని ప్రాజెక్టుల గేట్లను ఎత్తివేశారు. మనకు కేవలం నెలరోజులు మాత్రమే అవకాశం ఉంటుంది. ఈ ఒక్క నెలలోనే అన్ని రిజర్వాయర్లు, చెరువులు నింపుకోగలగాలి. కృష్ణా పరీవాహక ముంపు ప్రాంతాల్లో తీసుకోవాల్సిన చర్యలన్నీ తీసుకోండి. కొన్ని చోట్ల కాల్వలకు గండ్లు పడుతున్నాయి. గోదావరిలో వరదలు తగ్గుతున్నాయి. ఆ ప్రాంతాల్లో వ్యాధులు రాకుండా జాగ్రత్తలు తీసుకోండి. రాయలసీమ, ప్రకాశం, నెల్లూరు జిల్లాల కలెక్టర్లు కంటెంజెన్సీ ప్లాన్ చేయండి అని కలెక్టర్లకు సూచించారు. అదే విధంగా... ఆరుతడి పంటలకు అవసరమైన విత్తనాలను సేకరించాలన్నారు.

### ఆర్థిక పరిపుష్టిని సాధించేలా

# విఎంఆర్డీఏ అడుగులు

**ఎన్.ఏ.డి. పై వంతెన పనులపై ప్రత్యేక దృష్టి .. మాస్టర్ ప్లాన్ తయారీలో ప్రజాభిప్రాయం ప్రస్ఫుటించాలి**

**రాష్ట్ర పట్టణాభివృద్ధి, మున్సిపల్ శాఖామంత్రి బొత్స సత్యనారాయణ**



విశాఖ సిటీ : స్వయం సమృద్ధితో విఎంఆర్డీఏ ఆర్థిక పరిపుష్టిని సాధించేలా అడుగులు వేయాలని రాష్ట్ర పట్టణాభివృద్ధి, మున్సిపల్ శాఖామంత్రి బొత్స సత్యనారాయణ తెలిపారు. మంగళవారం విఎంఆర్డీఏ కార్యాలయంలో చైర్పర్సన్ ద్రోణంరాజు శ్రీనివాస్ రావుతో కలసి పలు ప్రాజెక్టులపై అధికారులతో సమీక్షించారు. తొలుత విఎంఆర్డీఏ కమిషనర్ పి. కోటేశ్వర రావు వివరిస్తూ విఎంఆర్డీఏ బోర్డు ఏర్పాటు కావలసి ఉందని పేర్కొన్నారు. మాస్టర్ ప్లాన్ తయారీ జరుగుతుందని, మార్చ్ 2020 నాటికి పూర్తి కావస్తుందని, దీనిని 20 యేళ్లకు తయారు చేస్తున్నామని తెలిపారు. ఎన్.ఏ.డి ఫ్లై ఓవర్ పనులు, కైలాసగిరి పై ప్రతిపాదించిన ప్రాజెక్టు, ముడసర్లోవ , మధురవాడ ఐ.టి సిటి, బీచ్ ఫ్రంట్ ప్రాజెక్టు, యారాడ హిల్స్ సమగ్రాభివృద్ధి ప్రాజెక్టు, ముల్టీ లెవెల్ పార్కింగ్ తదితర ప్రాజెక్టుల పై పవర్ పాయింట్ ద్వారా వివరించారు. ప్రస్తుత పరిస్తితి లో విఎంఆర్డీఏ కు ఆర్థిక సహకారం ఎంతైనా అవసరమని, ప్రభుత్వం నుండి ప్రాజెక్టులు వస్తేనే స్వయం సమృద్ధిని సాధించగలమని మంత్రిని కమిషనర్ కోరారు. మంత్రి బొత్స స్పందిస్తూ విశాఖ అభివృద్ధి పై ప్రత్యేక దృష్టి పెట్టడం జరుగుతుందని , ఉద్యోగ పరంగా, ఇన్ఫ్రాస్టక్చర్ పరంగా ప్రజలకు ఉపయోగపడే ప్రాజెక్టుల ప్రతిపాదనలను విఎంఆర్డీఏ ద్వారా పంపించాలని, వాటిని పరిశీలించి అనుమతులను ఇస్తామన్నారు.

ఐతే టూరిజం, జీవీఎంసీ, విఎంఆర్డీఏ సంయుక్తంగా చర్చించుకుని ఒక స్పష్టమైన అవగాహనతో ప్రాజెక్టులను ముందుకు తీసుకువెళ్లాలని అన్నారు. అదే విధంగా విఎంఆర్డీఏ కు చెందిన పలు కేస్‌లు ఎంతో కాలంగా పెండింగ్‌లో ఉన్నాయని, వాటి వివరాలను కూడా అందిస్తే సత్వర పరిష్కారం కోసం కృషి చేస్తామని అన్నారు. బీచ్ ఫ్రంట్ ఇంటెగ్రేటెడ్ ప్రాజెక్టు పై చర్చిస్తూ పార్లమెంట్ సభ్యులు ఎం.వి.వి.సత్యనారాయణ ప్రజలు వ్యతిరేకిస్తున్నారని తెలుపగ, ప్రజల ఆకాంక్షాల మేరకు, అందరి ఆమోదం తో చేపట్టడం జరుగుతుందని మంత్రి అన్నారు.

ఎన్.ఏ.డి పై వంతెన పనుల పై మంత్రి ఆరా తీశారు. ప్రస్తుతం 35 శాతంవరకు పూర్తి అయినాయని కమిషనర్ తెలుపగ ఆ పనులను త్వరలో తనిఖీ చేస్తానని, అనంతరం పనుల పురోభివృద్ధిపై సమీక్షిస్తానని మంత్రి తెలిపారు. మౌలిక సదుపాయాల కల్పన ప్రధానమైనదిగా ప్రభుత్వం భావిస్తోందని పై వంతెన పనులను త్వరలో అయ్యేలా కృషి చేస్తామనియన్నారు. మాస్టర్ ప్లాన్ రహదారుల పై మంత్రి ఆరా తీశారు. విఎంఆర్డీఏ ద్వారా 24 మాస్టర్ ప్లాన్ రహదారులను ప్రతిపాదించడం జరిగిందని, తొలి దశలో 7 రహదారులను చేపట్టడం జరుగుతుందని సెక్రెటరీ శ్రీనివాస్ వివరించారు. 25 శాతం పనులు పూర్తి కానందున నిబంధనల మేరకు విశాఖ వాలీ స్కూల్ నుండి బీచ్ రోడ్ వరకు వేసే రోడ్, దువ్వాడ-లంకెలపాలెం రోడ్ లను ప్రభుత్వానికి పంపడం జరిగిందని, ఉత్తర్వుల కోసం చూస్తున్నామని అన్నారు. మంత్రి స్పందిస్తూ వెంటనే మరో లేఖ ఇవ్వాలని, తక్షణమే అనుమతులు జారీ చేస్తామని అన్నారు. పనులు ఏవీ ఆగకూడదని, ఇలాంటి అంశాలను వెంటనే తన దృష్టికి తేవాలని సూచించారు.

మాస్టర్ ప్లాన్ తయారీలో రహదారుల అభివృద్ధి, మౌలిక వసతుల కల్పన, టౌన్ షిప్ డెవలప్మెంట్ కు ప్రాధాన్యత ఇవ్వాలని, ప్రజల అభిప్రాయాలను కూడా స్వీకరించాలని సూచించారు. మాస్టర్ ప్లాన్ డ్రాఫ్ట్ ను ముందుగా ప్రజల ముందు ఉంచాలని, స్థానిక అంశాలతో పొందుపరిచిన మాస్టర్ ప్లాన్ అందరికీ ఉపకరిస్తుందని అన్నారు.

#### త్వరలోనే పెండింగ్ ప్రాజెక్ట్‌లు పూర్తి

ల్యాండ్ పూలింగ్ చేసిన భూముల్లో ఎక్కడా ఒక్క ఇల్లు కూడా ప్రారంభం కాలేదని మంత్రి బొత్స సత్యనారాయణ ఆగ్రహం వ్యక్తం చేశారు. ల్యాండ్ పూలింగ్ చేసిన ప్రాంతాల్లో టెండర్‌లు పిలవలేదు.. టిడ్‌కోకు కూడా భూమిని కేటాయించలేదని తెలిపారు. త్వరలోనే పెండింగ్‌లో ఉన్న ప్రాజెక్ట్‌లన్నింటిని పూర్తి చేస్తామని తెలిపారు. యారాడతో పాటు మరో నాలుగైదు పెద్ద ప్రాజెక్ట్‌లు పెండింగ్‌లో ఉన్నాయన్నారు. విశాఖ శరవేగంగా అభివృద్ధి చెందుతుందన్నారు. విశాఖను పర్యాటకంగా అభివృద్ధి చేయడానికి ప్రభుత్వం ఓ ప్రణాళిక ప్రకారం ముందుకు వెళ్తుందని తెలిపారు. బీచ్‌రోడ్డు అభివృద్ధిపై గత ప్రభుత్వం హయాంలో ఉన్న ప్రతిపాదనలను సమీక్షిస్తున్నామన్నారు.

#### విఎంఆర్డీఏ అభివృద్ధికి సహకరించాలి: చైర్పర్సన్ ద్రోణంరాజు శ్రీనివాస్ రావు

ఉత్తరాంధ్ర లోనే సీనియర్ అయిన బొత్స సత్యనారాయణ గారు పట్టణాభివృద్ధి శాఖ మంత్రి గా బాధ్యతలను స్వీకరించడం అదృష్టంగా భావిస్తున్నానని, ఏదైనా చేయగల సమర్ధత, శక్తి ఉన్న మంత్రి అయినందున విఎంఆర్డీఏ అభివృద్ధికి సహకరించాలని చైర్పర్సన్ ద్రోణంరాజు శ్రీనివాస్ రావు మంత్రిని కోరారు. ప్రభుత్వం లో కీలక మంత్రి గా కీలక శాఖను నిర్వహిస్తున్నారని, వి ఎం ఆర్ డి ఏ ను ముందుకు తీసుకువెళ్లడం లో కూడా కీలకంగా వ్యవహరిస్తారని ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమం లో అనకాపల్లి శాసన సభ్యులు గుడివాడ అమర్నాథ్ , సంయుక్త కలెక్టర్ లో తేటి శివ శంకర్ , వి ఎం ఆర్ డి ఏ విభాగధికారులు హాజరైనారు.

### అపోలో హాస్పిటల్స్ ఆధ్వర్యంలో

# అవయవదానంపై అవగాహన

**బీచ్‌రోడ్‌లో వాక్‌థాన్**



విశాఖపట్నం : అపోలో హాస్పిటల్స్, విశాఖపట్నం, అవసరమైన జీవితాలను కాపాడటానికి ఒక వీక్షణతో ఆర్గాన్ డొనేషన్ అవేర్నెస్ యొక్క కదలికను ప్రారంభిస్తుంది.

మన దేశంలో పెద్ద సంఖ్యలో ప్రజలు అవయవ వైఫల్యంతో బాధపడుతున్నారు. వారికి అవయవ మార్పిడి సాధారణ జీవితాన్ని గడపడం అవసరం. కానీ ప్రధాన సమస్య సరఫరా మరియు డిమాండ్. మార్పిడికి తగినంత అవయవాలు అందుబాటులో లేవు. కొరత కారణంగా లక్షలాది మంది చనిపోతున్నారు . 1995 వరకు మన రాష్ట్రంలో దేశంలో అవయవ దానం లేదా మార్పిడిని నియంత్రించే చట్టాలు లేవు. ప్రభుత్వం మానవ అవయవాల మార్పిడి చట్టంను అమలు చేసింది. దీని ద్వారా, ఒకరు సమీప బంధువులకు మాత్రమే అవయవాలను దానం చేయవచ్చు. ఇది మన రాష్ట్రంలో మార్పిడి విధానాన్ని కొంతవరకు క్రమబద్దీకరించింది.

2010లో, మరణించిన దాత మార్పిడి కార్యక్రమాలు మన దేశంలో మొట్టమొదటిసారిగా మెదడు చనిపోయిన వ్యక్తుల నుండి అవయవాలను క్రమబద్ధీకరించడం ప్రారంభించబడింది. మెదడు చనిపోయిన వ్యక్తుల నుండి ఆర్గాన్ కోత, అవసరమైన రోగు లకు కేటాయించడం ద్వారా చేయ బడినది జీవాండన్ అని పిలువబడే ప్రభుత్వ సంస్థ, జీవాందన్ అవగాహన కార్యక్రమాలు మరియు మార్పిడి సమన్వ యకర్తలకు శిక్షణ ఇస్తుంది. జీవాందన్ ఆసుపత్రులలో నాణ్యత మరియు సౌకర్యాలను పర్యవేక్షిస్తాడు మరియు మార్పిడి ప్రక్రియలను నిర్వహించడానికి వారిని అనుమతిస్తాడు. మన రాష్ట్రంలో, ప్రత్యక్ష మరియు మరణించిన దాతల మార్పిడి రెండూ జరుగుతున్నాయి. దాదాపు 30-40 మంది మెదడు చనిపోయిన వ్యక్తులు గత 4 సంవత్సరాలుగా ప్రతి సంవత్సరం అవయవాలను దానం చేస్తున్నారు. ఈ నోబెల్ చట్టం ద్వారా వీరాళం, సమాజానికి ప్రయోజనం గురించి చాలా అవగాహన కల్పించాలి. ఈ ప్రక్రియ ద్వారా పెద్ద సంఖ్యలో ప్రాణాలు మరియు కుటుంబాలు రక్షించబడతాయి. గుండె మార్పిడి, తక్కువ ఇన్వాసివ్ కార్డియాక్ హైబ్రిడ్ శస్త్రచికిత్సలు, ఇంటర్వెన్షనల్ కార్డియాలజీతో సహా అవయవ మార్పిడి నుండి, తాజా పురోగతి యొక్క సాటిలేని ప్రయోజనాలు అసమర్థమైన లేదా అధిక ప్రమాదం ఉన్న రోగులకు సమర్థవంతంగా చికిత్స పొందటానికి మరియు ఆరోగ్యకరమైన జీవితానికి రెండవ అవకాశాన్ని పొందడానికి సహాయపడతాయి. అపోలో, ఈ రకమైన కార్యకలాపాలను ప్రయత్నించడం మరియు సాధించడం ద్వారా అవయవ మార్పిడిలో కూడా ఒక అద్భుతం సృష్టించడానికి అడుగు పెడుతుంది మరియు సమీప భవిష్యత్తులో వేలాది మంది ప్రాణాలను కాపాడటం ద్వారా అభివృద్ధి చెందుతుంది.




# సమస్యత్మక ప్రాంతాలపై దృష్టి సారిస్తున్నాం

- అవాంఛనీయ సంఘటనలు జరగనివ్వం
- కొత్తవారి కదలికలపై నిఘా ఉంచాం
- హెూటల్స్, లాడ్జిల్లో విస్తృత తనిఖీలు నిర్వహిస్తున్నాం
- అనుమానితులు సంచరిస్తే సమాచారం అందించండి
- స్వాతంత్ర్య వేడుకలపై గట్టి నిఘా
- వెస్ట్ సబ్ డివిజన్ ఏసీపీ స్వరూపా



విశాఖ సిటీ : నగరంలో నిర్వహించనున్న స్వాతంత్ర్య వేడుకలలో ఎటువంటి అవాంచ నీయ ఘటనలు జరగకుండా ముందస్తు చర్యలు చేపట్టడం జరిగిందని వెస్ట్ సబ్ డివిజన్ ఏసీపీ స్వరూపా పెర్కొన్నారు . ఈమేరకు విలేకర్ల సమవేశంలో ఏసీపీ స్వరూపా మాట్లాడుతూ కేంద్రం ఆర్టికల్ 370 జిఒ రద్దు చేసిన నేపథ్యంలో ఎటువంటి అవాంచనీయ ఘటనలు జరగ కుండ ముందస్తు భద్రత చర్యలలో బాగంగా ఇప్పటికే సమస్యత్మక ప్రాంతలపై దృష్టి సారించామన్నారు . తమ పరిధి లో ఉన్న సి.ఐ , ఎస్ .ఐ లకు పలు కూడళ్ల వద్ద స్పెషల్ డ్రైవ్ నిర్వహించాలని ఆదేశించామన్నారు. అదే విదంగా హెూటల్స్ , లాడ్జ్ లలో విస్తృత తనిఖీలు చేపట్టే విదంగా చర్యలు చేపట్టడం జరిగిందన్నారు . నగరానికి వచ్చే కొత్తవారి కదలికలపై నిఘా ఉంచామని ఎవరైనా అనుమానితులు సంచరిస్తే సమీప పోలీస్ స్టేషన్‌లో సమాచారం అందించాలని ఈసందర్భంగా ఏసీపీ స్వరూపా కోరారు

### వెస్టిండీస్‌లో టీమిండియా మేనేజర్

## అసభ్య ప్రవర్తన

దిల్లీ: భారత క్రికెట్ జట్టు అడ్మినిస్ట్రేటివ్ మేనేజర్ సునిల్ సుబ్రమణ్యాన్ని క్రికెట్ పాలకుల కమిటీ తీవ్రంగా హెచ్చరించింది. వెస్టిండీస్‌లో భారత హైకమిషన్ అధికారులతో అసభ్యకరంగా ప్రవర్తించిన ఆయన్ను సిరీస్ మధ్యలోనే వెనక్కి పిలిపించే అవకాశం ఉంది. 2017లో మేనేజర్‌గా నియామకమైన సునిల్‌కు కోచ్ రవిశాస్త్రి, సహాయ సిబ్బందితో పాటే 45 రోజుల గడువు పొడగించారు.






Editor : B. Chandra Sekhar, Printed and Published by him on behalf of **VIJAYABHANU PUBLICATIONS PVT. LTD.,** Published and Printed at **VIJAYABHANU PRESS,** D.No. 9-3-17, Pithapuram Colony, Visakhapatnam - 530 003.
R.N.I. No. 32157/77. Postal Regd. No. J/VM-RNP/32 ☆ Phone : 2564353, Fax : 0891-2569004 ☆ e-mail: vijayabhanudaily@gmail.com